నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం డిసెంబర్ 2, 2024

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

ఏంఈఓ బైరి సరళ



నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలనీ మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయంలో పాఠశాలల విద్యార్థులకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.ఈ.ఓ. హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని పోటీ తత్వాన్నిపెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హంస రామకష్ణ, శౌరీలు,పల్లవి,మంజుల, ఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న, అశోక్, యాదగిరి సీఆర్పీలు సంపత్, బాలు, శిల్ప పాల్గొన్నారు.

జిల్లాస్థాయికి ఎంపికైన అక్కా, తమ్ముడు

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జూనియర్ విభాగంలో, సీనియర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ తెలిపారు.వ్యాసరచన జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెడ్డబోయిన కిషోర్ ,సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన రెడ్డబోయిన కీర్తన ఇద్దరు అక్కా తమ్ముళ్లు కావడం విశేషం .

ప్రజా పాలనపై విద్యార్థులకు అవగాహన అవసరం

ఎంఈఓ ఎం శ్రీధర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజాపాలనపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీధర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి నుండి 7వ తరగతి విద్యర్థులకు 'భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర, 8వ తరగతి నుండి 10వతరగతి విద్యర్థులకు "నేనే సీఎం అయితే ఏం చేస్తావ్ అనే అంశాలపై విద్యార్థులకు మండలస్థాయికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఈఓ శ్రీధర్ ముఖ్య అతిథి హాజరై పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. భారతదేశ అభివద్ధిలో రైతుల పాత్ర అనే అంశం పై నిర్వహించిన పోటీలలో వర్ధన్నపేటలోని తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ విద్యార్థి బి అఖిల్‌కు ప్రథమ బహుమతి, ఉప్పరపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి ఎస్ సాకేత్ ద్వితీయ బహుమతి సాధించారు. నేనే సీఎం అయితే ఏం చేస్తావ్‌బీ అనే అంశంపై నిర్వహించిన పోటీలలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి ఎండి ఇంతియాజ్ ప్రథమ స్థానం, ఇల్లంద మాబడి విద్యార్థి ఎండి ఆశ ద్వితీయ బహుమతి సాధించగా జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి విద్యార్థి జయశ్రీ తతీయ స్థానం సాధించారు. విద్యార్థులకు ఎంఈఓ శ్రీధర్ చేతుల మీద బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల కే కుమారస్వామి, సతీష్, క్రిష్, కిషోర్‌కుమార్, సదానందం, మహేందర్, సిఆర్పి రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా పాలన విజయోత్సవాల సంద ర్భంగా ఆదివారం మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో దేశాభివద్ధిలో రైతు పాత్ర, సీనియర్స్ విభాగంలో ఒకవేళ నేనే ముఖ్య మంత్రిని అయితే అనే అంశాల మీద పోటీ పరీక్ష నిర్వహించారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను బి.హారిక జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి, ఎల్. చరణ్ చౌహన్ ఆర్ డి ఎఫ్ కల్లెడ, ఆర్షం సహస్ర లయోలా హై స్కూల్, జూనియర్స్ విభాగంలో ప్రథమ ద్వితీయ తతీయ బహుమతులను వరుసగా ఎండీ యాశీరుద్దీన్ ,జడ్పీహెచ్ఎస్ కొంకపాక, ఆకుతోట నవ్య కేజీబీవి, ఏ.శ్రీనిధి ఆర్ డి ఎఫ్ గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి అందజేశారు. ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విజేతలు జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల శంభునిపేట లో జరిగే పోటీలలో పాల్గొంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ బిక్షపతి, పాక రమేష్ బాబు, డాక్టర్ మడత భాస్కర్, ఎమ్మార్పీ సీఈవో జయరాజ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు



నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు దేశాభివద్ధిలో రైతుల పాత్ర, నీవే సీఎం ఐతే అనే అంశాలపై వ్యాస రచన పోటీలు ఆదివారం నిర్వహించినట్లు ఎంఈఓ రత్నమాల చెప్పారు. 6,7 తరగతుల విభాగంలో తెలంగాణ గురుకుల పాఠశాలకు చెందిన లక్ష్మి ప్రసన్న ప్రథమ స్థానము, కస్తూర్బా పాఠశాలకు చెందిన దేవిశ్రీ ద్వితీయ స్థానము, 8, 10వ తరగతి విభాగంలో తెలంగాణ గురుకుల పాఠశాల కు చెందిన హాసిని ప్రథమ స్థానం, నెక్కొండ జడ్పీ స్కూలుకు చెందిన రాంచరణ్‌చారి ద్వితీయ స్థానం సాధించనట్లు చెప్పారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పోటీల్లో పాల్గొన్నట్లు ఎంఈఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన సభకు తరలివెళ్లిన నాయకులు

నవతెలంగాణ-ఖానాపురం

వర్గీకరణ పేరుతో మాలలను, మాదిగలను వేరు చేసి వర్గ పోరును సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నుతోందని, వర్గీకరణ వద్దు కలిసి ఉండడమే ముద్దు అనే నినాదంతో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మాలల సింహగర్జన సభకు ఆదివారం నాయకులు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు ముడుసు రమేష్, కులం పెద్ద మనుషులు మర్రి దావీదు, కనుకుల కట్టయ, మర్రి ప్రభాకర్, మర్రి ప్రేమయ్యా, మర్రి రాజాలు, బద్దెపూడి కుమార్, బైరి సునీలు, రేకుల రాజు, శోభన్, గ్రామస్తులు ఉన్నారు.



పర్వతగిరి : మండలంలోని వివిధ గ్రామాల మాలలు మండల కేంద్రానికి చేరుకొని మాల మహానాడు మండల అధ్యక్షుడు మాడుగుల రాజు ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రమేష్, మహేష్, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి చీదురు తిరుపతి, ఉపాధ్యక్షుడు నాగుల కుమారస్వామి, దామెర సారంగాపాణి, రజినీకాంత్ భరత్, జనార్ధన్, వివిధ గ్రామాల నాయకులు, యువతి యువకులు, మహిళలు పాల్గొన్నారు.

నెక్కొండ : హైదరాబాదులో జరిగే మాల మహానాడు సింహగర్జనకు నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు భారీగా బస్సుల్లో తరలి వెళ్లారు. నెక్కొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల మహానాడు జిల్లా నాయకులు బక్కిఅశోక్, పోనుకంటి స్వామి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కారు కరుణాకర్, కన్వీనర్ కంచరదాసు రాజు, భక్కి కుమారస్వామి, బక్కి నరేష్, ముడుసు రమేష్ , బేతమల్ల కష్ణ, పోనకంటి అంజయ్య, సంపత్, పసుల అశోక్, దాసరి శ్రీనివాస్ తదితరులు తరలి వెళ్లారు.

కాశిబుగ్గ : సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన మాలల సింహగర్జనకు 14వ డివిజన్ నుండి ముడుసు నరసింహ ఆధ్వర్యంలో మాలలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈసందర్భంగా నరసింహ మాట్లాడుతూ దళితుల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్న మనువాదులను మాలలే మట్టు పెడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తరాల కుమార్, అంకెశ్వరపు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా యాదగిరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షునిగా కొత్తపల్లి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎన్టీఆర్ నగర్ కమిటీ హాల్ లో జరిగిన అభి వృద్ధి కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షునిగా కొత్తపల్లి యాదగిరి ప్రధాన కార్యదర్శిగా ఈర్ల రాజు కోశాధికారిగా డాక్టర్ కర్రు రాజేందర్ ఉపాధ్యక్షులుగా బొల్లం రవి, ఓర్సు అంజయ్య,, ఎల్లంశెట్టి వీరస్వామి, గౌరవ అధ్యక్షునిగా పిట్ట నగేష్ ముఖ్య సలహాదారులుగా ఈర్ల రాజేందర్, పల్లెపాటి రమేష్ రెడ్డి, బావండ్లపల్లి కిరణ్ కుమార్, అడుప మహేష్ సంయుక్త కార్యదర్శి ల్యాగాల బిక్షపతి, అర్మూర్ కుమార్, చెరుకు హరిబాబు, ఆర్గనైజర్లుగా జక్కుల ప్రశాంత్, ఉభిది సారంగం, కార్యవర్గ సభ్యులుగా కొమ్ము వినయ్, గోదాసి పూర్ణచందర్, కస్తూరి భరత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కషి చేస్తాను అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో నేటి నుంచి ఆఫ్‌లైన్ క్లాస్‌లు ప్రారంభం

శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది నియామకంలో జాప్యం..

తాత్కాలిక సిబ్బందితో విద్యార్థులకు తిప్పలే..!

నవతెలంగాణ-నర్సంపేట

వైద్య కళాశాలలో విద్యార్థులకు ఆఫ్‌లైన్ క్లాస్‌లు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయి. కళాశాలలో ఇప్పటి వరకు శానిటరీ, సెక్యూరిటీ సిబ్బంది నియమాకం చేయకపోవడంతో క్లాస్‌లు ఆలస్యంగా మొదలెట్టారు. ఈ యేడాది 50 ఎంబీబీఎస్ సీట్లను కేటాయించగా ఇటీవల కాళోజీ వైద్య యూనివర్సిటీ 50మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ మేరకు 50మంది విద్యార్థులు అడ్మిషన్ అయ్యారు. కళాశాలలో సరైన మౌళిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులకు వివిధ విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ కొద్ది రోజులుగా కళాశాలలో ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహిస్తుంది. పట్టణంలోని పాకాల రోడ్డులోని సర్వాపురం శివారులో 10 ఎకరాలలో జనరల్ ఆసుపత్రి నిర్మించారు. కిటికల్ కేర్ యూనిట్ నిర్మాణంలో కొనసాగుతుంది. కళాశాల, హాస్టల్



భవన సముదాయం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం ఆసుపత్రి పక్కనే మరో ఎనిమిది ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ యేడాది ఎంబీబీఎస్ విద్యార్థులకు బోధనలు నిర్వహించేందుకు ఆసుపత్రి భవన సముదాయంలోని సీ,బీ బ్లాక్‌లను కేటాయించారు. సీ,బీ బ్లాక్‌లోని పై అంతస్తులో విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలను కల్పించారు. కళాశాలకు 58మంది శానిటరీ సిబ్బందిని, సెక్యూరిటీ సిబ్బందిని నియమాకం చేయాల్సి ఉంది. హాస్పటల్‌లో మరో 60మంది పేషంట్ కేర్ సిబ్బందిని నియమించాలి. వైద్య శాఖ ఇందుకోసం ఆర్థిక శాఖకు నివేదించినా ఇప్పటి వరకు అనుమతి రాలేదు. నీట్ కౌన్సిలింగ్ ఆలస్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ యేడాది వైద్య కళాశాలల్లో బోధనలు అకాడమిక్‌లో నిర్ణీత సమయానికి ఆలస్యంగా ప్రారంభించారు. పలు కళాశాలలో నెల రోజులుగా బోధనలు మొదలు కాగా ఈ సంవత్సరం కొత్తగా ఏర్పాటు చేసిన కళాశాలలో మాత్రం సరైన మౌళిక వసతులు లేక సిబ్బంది నియమాకం చేయనందున కొద్ది రోజులుగా ఆన్‌లైన్ పద్దతిలో క్లాస్‌లు నిర్వస్తున్నారు. ఇప్పటికీ ఆర్థిక శాఖ నుంచి అనుమతి రాకపోవడం వల్ల ఉన్నతాధికారులు ఇంకా ఆలస్యమైతే విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుందని ఎలాగొలా ప్రత్యక్ష బోధనలు నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. జిల్లా కలెక్టర్ తాత్కాలికంగా కొందరిని మున్సిపల్ సిబ్బందిని నియమాకం చేశారు. దీంతో ఈ రోజు నుంచి కళాశాలలో విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే తాత్కాళిక సిబ్బందితో విద్యార్థులకు ఇక్కట్లు తప్పని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం ఇప్పటికైనా సిబ్బంది నియమాకం చేసి వైద్య విద్యార్థులకు సక్రమంగా బోధనలు అందేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరు పోరాడాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఎయిడ్స్ మహమ్మారిపై ప్రతి ఒక్కరు పోరాడాలని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వీఎం. జయుడు, డాక్టర్ పీ.గోపాల్ అన్నారు. ఆదివారం ఐఎంఏ, వాకర్స్ అసోసియేషన్, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వంచారు. మేయిన్‌రోడ్డుపై ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రమాద కరంపై అవగాహ పెంచుకోవాలని ప్రత్యేకించి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్, గీతాంజలి గ్రూపు ఆఫ్ చైర్మన్ వేములపెల్లి సుబ్బారావు, డాక్టర్ ఏ.మోహన్‌రావు, డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ జే.ఉదయసింగ్, డాక్టర్



రవికృష్ణ, డాక్టర్, ప్రమోద్, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పీ.భారతి, డాక్టర్ సుజాతరాణి, డాక్టర్ నవత, డాక్టర్ షీతల్ రామ్‌రాజ్, వీరారెడ్డి, బాస్కర్, ప్రేమ్‌సాగర్, శ్రీకాంత్, కర్ణాకర్‌రెడ్డి, వెంకట్, శ్రీనివాస్, గోపి పాల్గొనగా అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లా భారతి, వాణి, సరోజన, సబిత, సునిత, సరస్వతి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సరోజ అన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడారు. అనంతరం వ్యాధి నివారణకు కషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, స్టాఫ్ నర్సు హేమలత, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 'రేవూరి' పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

మృతుల కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలోని గుడెప్పహడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది కొండ రఘుపతి తండ్రి సాంబయ్య ఇటీవలే మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ మెంబర్ చిరు (బాబు మియా) తమ్ముడు ఎండీ షరీఫ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఇప్ప రాజు రోడ్డు ప్రమాదంలో కొద్దిరోజుల క్రితం మృతి చెందారు. వీరి కుటుంబాలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదివారం పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూర్ సొసైటీ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, జిల్లా నాయకులు మార్క రజనీకర్, మాజీ ఎంపిటిసి పరికరాల వాసు, మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, అలువాల రవి, పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, బయ్య తిరుపతి, సీనియర్ నాయకులు బోరిగం స్వామి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరుడు బాల్‌మల్లేష్‌కు మరణం లేదు

నవతెలంగాణ-హసన్‌పర్తి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క బాల్ మల్లేష్‌కు మరణం లేదని, ఆయన త్యాగాలను ఆశయాలను కొనసాగించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు నేదునూరి రాజమౌళి, మానవ హక్కుల ఉద్యమ నేత దొమ్మాటి ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్క బాల్ మల్లేష్ సోషలిజం, కమ్యూనిజం గురించి చెప్పడం మాత్రమే కాదు ఆచరణ వాదిగా ఆచరణలో చేసి చూపించిన గొప్ప విప్లవ వీరుడు అమరుడని అన్నారు. ఆయన నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ వ్యక్తిగత జీవితం మాత్రమే జీవితం కాదని, ప్రజల కోసం పార్టీ కోసం పని చేయడం మహోన్నతమైన జీవితమని భావించి 40సంవత్సరాల క్రితమే కులాంతర వివాహము చేసుకుని కులవర్గ పోరాటాలని సమంతరంగా నడిపించాలని బాటలు వేసిన మార్గదర్శకుడని అన్నారు.



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ఏఐసిటియు జిల్లా ఇన్చార్జ్ ఎన్‌రెడ్డి హంసరెడ్డి



నవతెలంగాణ-దామెర

భవన కార్మికుల హక్కులు వెల్ఫేర్ బోర్డును తీసివేసి ప్రైవేటీకరణ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐసిటియు జిల్లా ఇన్చార్జి హంసరెడ్డి అన్నారు. దామెర మండల కేంద్రంలో అఖిల భారత కార్మిక సంఘంలో సభ్యులుగా చేరిన సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లేబర్ కోడ్‌లో ఉన్న 44చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసిందని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించి గతంలో ఉన్న చట్టాలనే అమలులోకి తీసుకొచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఆశా వర్కర్ల నుండి అధిక పనిని తీసుకొని వేతనాలు మాత్రం పెంచడం లేదని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద భద్రయ్య మాట్లాడుతూ దామెర మండలంలోని భవన కార్మికులకు కమిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన డిసెంబర్ 16న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల కార్యాలయాల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని 50 మంది కార్మికులు అఖిలభారత కార్మిక సంఘంలో చేరారు.

స్వీయ సంరక్షణలో కుంగ్‌ఫూ దోహదం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వీయ సంరక్షణలో కుంగ్‌ఫూ కరాటే దోహద పడుతుందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడి అన్నారు. ఆదివారం హనుమకొండ జక్రియ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సెకండ్ నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే కుంగ్‌ఫు ఛాంపియన్ షిప్-2024 పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మార్షల్ ఆర్ట్స్ మనషి ఆరోగ్య పరిస్థితికి చాలా మెరుగైన క్రీడా అని, స్వీయసంరక్షణలో మార్షల్ ఆర్ట్స్ కరాటే, కుంగ్ ఫు చాలా దోహదపడుతాయన్నారు. యవ్వన దశలో మార్షల్ అలవాటు చేసుకోవడం చాలా అవసమన్నారు. కార్యక్రమంలో తోట వెంకటేశ్వర్లు, 10త్ డివిజన్ కార్పొరేటర్ కుమార్‌యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లం రమేష్, హరిసింగ్, డివిజన్ కార్యకర్తలు సతీష్, రాజు, జఫర్‌పాషా, టోర్నమెంట్ చైర్మన్ బండారి సంతోష్, డైరెక్టర్ బండారి నరేష్, దినేష్ నయీంపాషా, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థి దశనుండే పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనాలని ఎంపీడీవో అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులకు పునరుత్పాదకశక్తి వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో ఉండే పోటీ పరీక్షలకు సంసిద్ధమయ్యేందుకు ఉపాధ్యాయులు చెప్పే ప్రతి పోటీ పరీక్షలకు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాంధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సంక్షేమ సౌకర్యాలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు విద్యా, సంక్షేమ సౌక ర్యాలను వినియో గించుకోవాలని టిఎస్ఆర్‌జెసి ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా హసన్‌పర్తి తెలంగాణ గురుకుల పాఠశాలలో ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వర్ధన్నపేట,తిమ్మాపూర్ ఎంజెపి, హసన్‌పర్తి సోషల్‌వెల్ఫేర్, దేవన్నపేట ట్రైబల్ వెల్ఫేర్, టీఎస్ఆర్‌జెసి హసన్‌పర్తి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిలు అనిల్, భార్గవి, ఉపాధ్యాయులు లీలావతి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షుడిగా తొడుగుల జనార్ధన్

నవతెలంగాణ-నెక్కొండ

ఎమ్మార్పీఎస్ నెక్కొండ మండలం అధ్యక్షులుగా తొడుగుల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిర్రు కమలహాసన్ నియామకం చేస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మార్పీఎస్ నెక్కొండ మండల అధ్యక్షులుగా తడుగుల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు కమలహాసన్లకు నియమక పత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల పెళ్లి ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షులు నమిండ్ల క్లైమేట్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాబన్న, జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, వెంకన్న, బరిగెల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ రాష్ట్ర కమిటీ, జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

5న మండల స్థాయి వ్యాస రచన పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 5న అంబేద్కర్ యువజన సంఘం పర్వతగిరి ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుండి 11గంటల వరకు మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్య క్షులు జిల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల 8,9,10 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ పాఠశాల నుండి ఇద్దరు చొప్పున పాల్గొనవచ్చని తెలిపారు.గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 5016లు, మెమొంటో,ద్వితీయ బహుమతిగా రూ.3016లు మెమెంటో, తృతీయ బహుమతిగా రూ.2016లు మెమెంటో, కన్సోలేషన్ బహుమతిగా ఇద్దరికి రూ.1016లు మెమెంటో అందజేయబడుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ నల్లబెల్లి గ్రామంలో గతంలో ఐకేపీ సెంటర్ లేక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని,ఎమ్మెల్యే నాగరాజు చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పర్మిషన్ తీసుకోవడంతోనే నల్లబెల్లిలో ఐకేపీ సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మాలతీరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన బ్యాంక్ క్యాషియర్‌కు సన్మానం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న నవనీత్‌చారి చెన్నారావుపేట ఎస్.బిఐ బ్యాంక్ నుండి రఘునాథపల్లికి ఎస్.బి. ఐ బ్యాంకుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన నవనీత్ చారికి బ్యాంకు మేనేజర్ మోహన్‌కాంత్ ఆధ్వర్యంలో తోటి బ్యాంక్ ఉద్యోగులు,సిబ్బంది శాలువాలతో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌ఆఫీసర్ కట్ట స్వామి, ఉద్యోగులు శిరీష, దేవేందర్, వీరాచారి,సదిరం రాజు, శివ, గ్రామస్తులు, మహిళా సంఘాల సిఏలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కేతిడి యాద య్య కుమారుడు కేతిడి మధు వరంగల్‌లోని తన నివాసంలో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కేతిడి రవీందర్‌రెడ్డి, కేతిడి రాజిరెడ్డి, అంబాల రవి, చిలుపూరి వీరస్వామి, మెండే స్వామి, అంబాల రంజిత్ పాల్గొన్నారు.

డీసీసీబీ మేనేజర్‌కు సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

డీసీసీబీ బ్యాంక్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేనేజర్‌ను, సూపర్‌వైజర్‌లు ఆదివారం పర్వతగిరి డిసైటి చైర్మెన్ యం. మనోజ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వీరిని చైర్మెన్ మనోజ్‌కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన రంగు కర్ణాకర్‌గౌడ్ ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను కౌండిన్య గౌడ పరపతి సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ సంఘం నుండి 10వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో పట్టాపురం ఏకాంతం, కౌండిన్య గౌడ పరపతి సంఘం అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రంగు కుమారస్వామి, కౌండిన్యగౌడ పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి, బాల్య వెంకటరాజు, కౌండిన్య గౌడ పరిపతి సంఘం కోశాధికారి, సంగం గౌరవ సలహాదారులు రంగు కుమారస్వామి, జక్కుల మధు, బూర శ్యామ్, చిర్ర శ్రీనివాస్, మెరుగు రమేష్, బొమ్మెర లింగమూర్తి, నర్సింగ్ పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేటలో 1997- 98 పదవతరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎస్ఎస్-5 ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ విద్యార్థి దశనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. సుమారు 26 సంవత్సరాల క్రితం నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థానాలకు చేర్చిన ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గతంలో 1994-95 పదవతరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగిందని, ఆకార్యక్రమం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఆతరువాత 97-98 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల కార్యక్రమం జరగడం కూడా చాలా ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా మిగతా పదవతరగతి బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు కూడా ఈరెండు బ్యాచ్‌ల కార్యక్రమాలను ప్రేరణ తీసుకొని ఈకార్యక్రమాలకు ముందుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శంకేషి మల్లేశం, రవి, కత్తి వెంకటస్వామి, యోహానంద, విద్యార్థులు వనం శ్రీధర్, నాగరాజు, మధు, విజయ్, రఘు , శ్రీధర్, అనిల్, సుభాష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



2

నవతెలంగాణ

హనుమకొండ

సోమవారం డిసెంబర్ 2, 2024

ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఉత్సాహంగా క్రీడా శాఖ 2కె రన్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందని, ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు.



ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా క్రీడలు యువజన శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 2కే రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో చేయని సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాది వ్యవధిలోని గణనీయ ప్రగతిని సాధిస్తూ దేశంలోనే తెలంగాణా నెంబర్‌వన్‌గా నిలిచిందని తెలిపారు. రైతు రాజ్యంగా వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అన్ని రంగాల్లో విశేషంగా అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా విజయోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం జెండా ఊపి 2కె ప్రారంభించి అందులో పాల్గొన్నారు. బస్టాండ్ చౌరస్తా, అశోకథియేటర్, కుడా కార్యాలయం మీదుగా తిరిగి స్టేడియంకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జయంతి, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి తోట శ్యామ్, సీనియర్ పిడి ప్రభాకర్ రెడ్డి, క్రీడా శాఖ కోచ్‌లు నరేందర్, రమేష్, ప్రశాంత్ ,రాజు, అఫ్జల్, నవీన్, జీవన్, శంకర్, ప్రభుదాస్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహంలోని వివిధ వసతులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనశాల, తాగునీటి సౌకర్యం, శానిటరీ, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.



విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు సక్రమంగా అందేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి మెనూ ప్రకారంగా భోజన సౌకర్యం కల్పిస్తున్న దైనందిక రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. తాగునీటి సౌకర్యం సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఫిల్టర్ పాయింటును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జిల్లా అధికారిణి శ్రీలత, గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత, వసతి గృహాల సంక్షేమ అధికారి కృష్ణ, హాస్టల్ వార్డెన్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు టీజీఆర్ఎస్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-వేలేరు

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా వేలేరు మండల స్థాయిలో "రెన్యువబుల్ ఎనర్జీ సోర్సెస్" అనే అంశంపై మండలంలోని ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు ఆదివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు.



ఈ పోటీల్లో టీజీఆర్ఎస్ వేలేరు విద్యార్థి ఎస్ శరత్, రెండో స్థానంలో ఎర్రబెల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి భూక్య సాయికిరణ్, మూడోస్థానంలో మల్లికుదుర్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి కీర్తన ప్రతిభ కనబరిచారు. విజేతలకు ఎంఈఓ మొగిలిచెర్ల చంద్రమౌళి బహుమతులను అందజేసారు. సోమవారం (నేడు) జరిగే హనుమకొండ జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన ఎస్ శరత్ పాల్గొనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఎం చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్ అజయ్‌కుమార్, చంద్రమౌళి, శీను విద్యానంద్, ఉపాధ్యాయ, విద్యార్థి బృందం, అభినందించారు. కార్యక్రమంలో గైడ్ టీచర్లు జె అజయ్‌కుమార్, బి ప్రభాకర్, బి మోహన్‌లాల్‌నాయక్, టి రాధిక, పి సమ్మయ్య, సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, రాజ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి జీవితంలో ఉద్యోగ విరమణ కీలక ఘట్టం

కుమారస్వామికి సన్మానం ఇఇ సురేష్ బాబు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతీవ్యక్తి జీవితంలో పదవీ విరమణ పొందడం కీలక ఘట్టమని ఆర్అండ్‌బి ఇఇ సురేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్‌స్వామిని అధికారులు, తోటి సిబ్బంది బంధువులు, మిత్రులు శాలు వాలతో ఘనంగా సన్మా నించి, జ్ఞాపికలను అంద జేశారు.



హసన్‌పర్తి మండల కేంద్రం 66 డివిజన్‌కి చెందిన కుమారస్వామి ఆం "అండ్ బీలో 37 ఏండ్లు పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి డిజిల్ రోడ్ రోలర్‌గా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో మైళ్లు రాళ్లలో ఒకటని అన్నారు. అత్యంత నిజాయితీ, మంచి మనస్సుతో పనిచేసిన వారు పదవి విరమణ అనంతరం సుఖసంతోషాలతో గడుపుతారని పేర్కొన్నారు. డీఈ రాజా పాండ్యా మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పదవి విరమణ పొందిన కుమారస్వామి ఆశయాలను, ఆదర్శాలను, సేవలను ఆకళింపు చేసుకోవాలని పేర్కొన్నారు. కుమారస్వామి తన సర్వీసు కాలంలో అనేక అవార్డులు పొందడం, ఆయన చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు. అనంతరం విరమణ పొందిన కుమారస్వామి మాట్లాడుతూ తన సర్వీస్ కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు.

చెట్లను విముక్తి చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నగరానికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు ప్రకాష్ ఆదివారం వరంగల్ హంటరోడ్ సర్కిల్ భద్రకాళా ట్యాంక్ నుండి అదాలత్ వరకు చెట్లను ఇరువైపులా తొలగించారు. ప్రచారంలో భాగంగా చెట్లకు మొలలు కొట్టి బోర్డులు పెడుతున్నారు, మొలలు చెట్లకు కొట్టడం వలన చెట్ల ఎదుగుల లేకుండా పోతుందని పర్యావరణ పరిరక్షకుడు ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తక్షణమే స్పందించి వెంటనే వీరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఏటూరు నాగారం మండలంలో జరిగిన భారీ ఎన్కౌంటర్ నేపథ్యంలో ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ వద్ద జాతీయ రహదారి 163వ పై స్థానిక ఎస్సై జే పరమేశ్వర్ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం, ములుగు వైపు నుండి వరంగల్ వెళ్లే వాహనాలను ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుడా చైర్మెన్ 'ఇనుగాల'కు సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో గత కొన్ని నెలల క్రితం గ్రాండ్‌గా ఓపెన్ అయిన మనఊరి వంటకం హోటల్‌ను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సందర్శించి సందడి చేశారు. హోటల్లో టిఫిన్ చేసి యాజ మాన్యాన్ని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రుచికరమైన టిఫిన్స్, భోజ నాన్ని అందించడం అభినంద నీయమని అన్నారు. అనంతరం మన ఊరి వంటకం యాజమాన్యం కోరె పున్నంచందర్, కిరణ్, కుడా చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, కడారిఅశోక్, కడారి సురేందర్, అర్జున్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రంలో తూకాలు లేవు

రైతులే వేబ్రిడ్జి వేసుకుంటున్న వైనం
ప్రైవేటు వాహనాల్లో మిల్లులకు ధాన్యం తరలింపు
రవాణా ఖర్చును తమకే చెల్లించాలని రైతుల డిమాండ్

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారుల బెడద నుండి కాపాడడానికి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, గత నెలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం రోజునే ధాన్యం బస్తా తూకం వేశారని, ఇప్పటివరకు తూకాలు లేవని రైతులు తెలపడం గమనార్హం. రైతులే గట్లకానిపర్తి గ్రామంలోని మల్లికార్జున్ రైస్ మిల్లు నుండి గన్ని సంచులు తెచ్చుకొని బస్తాలలో ధాన్యాన్ని నింపి ప్రైవేటు టాటా ఏసీ, ట్రాక్టర్లు,





డీసీఎం వ్యాన్లలో లోడ్ చేసుకుని వేబ్రిడ్జి కాంటా వేసి రైస్ మిల్లులలో దిగుమతి చేస్తున్నారు.వే బ్రిడ్జి బిల్లులను కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు అప్పగిస్తున్నారు. రైతులు ధాన్యాన్ని తరలించడానికి టాటా ఏసీ వాహనానికి 2,000, ట్రాక్టర్కు 3,000, డీసీఎం వ్యాన్‌కు రూ.4,500 చొప్పున చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. రవాణా ఖర్చులు తామే భరిస్తున్నామని, కొనుగోలు కేంద్రం నుండి ఒక్క లారీలో ధాన్యం ఎగుమతి చేయలేదని, రవాణా చార్జీలు రవాణా కాంట్రాక్టర్కు కాకుండా తమకే చెల్లించాలని రైతులు మోరే రమేష్, మాదాసి సతీష్, గాదెం మహేందర్, చెలుపూరి లింగయ్య డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని గన్ని సంచులలోకి నింపుకొని కుట్లు వేసుకొని వాహనాలలో లోడ్ చేసుకుంటున్నామని తెలుపగా, మరి కొంతమంది రైతులు ధాన్యాన్ని నింపి కుట్టి వాహనాలలో లోడ్ చేసినందుకు హామలీలకు బస్తాకు 15 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నట్లు రైతులు తెలిపారు. వే బ్రిడ్జ్ బిల్లు మాత్రమే తమ వద్ద ఆధారం ఉందని, మరొక వే బ్రిడ్జి బిల్లుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను నిర్వాహకులకు అందజేస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులు తమకు ఎలాంటి రసీదు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా డిసిఓ అధికారులు స్పందించి ధాన్యం తరలిస్తున్న ట్రాన్స్పోర్ట్ డబ్బులను తమకే ఇప్పించాలని రైతులు వేడుకుంటున్నారు. ఇదే విషయమై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరణ కోరగా 7వేల గన్ని సంచులను రైతులకు పంపిణీ చేశామని, తాము తూకం వేసిన ధాన్యానికి రసీదులు ఇస్తున్నామని, రైతులే ధాన్యాన్ని కాంటాలు పెట్టకుండా మిల్లులకు తరలిస్తే రైతులే తమకు వే బ్రిడ్జి రిసిప్ట్ అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్పోర్ట్ డబ్బుల విషయాన్ని అధికారుల దష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

రవాణా చార్జీలు తమకే ఇవ్వాలి

కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తూకాలు పెట్టకపోవడంతో తామే రైసు మిల్లుల నుండి గన్ని సంచులు తెచ్చుకొని ధాన్యాన్ని నింపి 270 బస్తాలను డీసీఎం వ్యాన్‌లో నింపి వేబ్రిడ్జి వేశాక, రైస్ మిల్లుకి ధాన్యం బస్తాలను ఎగుమతి చేశా. డీసీఎంకు 4,500 కిరాయి చెల్లించా. రవాణా డబ్బులను లారీ కాంట్రాక్టర్‌కి కాకుండా, తామే రవాణా చేసుకోవడంతో తమకే రవాణా డబ్బులు చెల్లించి ఆదుకోవాలి.



చేలుపూరి లింగయ్య (రైతు, ప్రగతి సింగారం)

88బస్తాలు మిల్లులో దిగుమతి చేశా

వరిపంట సాగు చేయగా 88బస్తాల సన్నధాన్యం దిగుబడి అయింది. కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకున్న. గట్లకానిపర్తి మల్లికార్జున రైస్‌మిల్లు నుండి గన్ని సంచులు తెచ్చుకొని ధాన్యాన్ని నింపి స్వయంగా కుట్లు వేసుకున్న. టాటా ఏసీ వాహనాన్ని రెండు వేల కిరాయికి మాట్లాడుకుని ధాన్యాన్ని వాహనంలో లోడ్ చేసుకుని వేబ్రిడ్జి వేసి మిల్లుకు ఎగుమతి చేశా. తన దగ్గర కేవలం వే బ్రిడ్జి బిల్లు మాత్రమే ఆధారం ఉంది. కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు వే బ్రిడ్జి బిల్లు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు, పట్టాపాస్ పుస్తకం జిరాక్స్‌ను అందజేశా. సొంత ఖర్చులతో ధాన్యాన్ని మిల్లుకు ఎగుమతి చేశా, రవాణా చార్జీలు తనకే చెల్లించాలి.



మాదాసి సతీష్ (రైతు ప్రగతి సింగారం)

విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య

నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్‌ను మంజూరు చేస్తాం
మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా
పరకాల ఎమ్మెల్యే రేవూరిప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గూడెప్పాడ్‌లోని పెద్దాపురం మహాత్మజ్యోతిరావు పూలే వసతి గృహాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని, పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి, విద్యార్థులకు ఎలాంటి



ఆటంకం కలగకుండా చూడాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించి, విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందజే యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్దపీట ఎస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. గురుకుల పాఠశాలకు అవసరమయ్యే మౌలిక సదుపాల ఏర్పాటుకు తాను సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లా డుతానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పెద్దపూర్ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామని, త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. పాఠశాలకు సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్‌ను మంజూరు చేసామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభిస్తుందని, దీనికి సంబంధించిన డిపిఆర్ కూడా తయారు చేసినట్టు చెప్పారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామెర అనిత, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు సొసైటీ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ ఎంపీటీసీ పరికరాల వాసు, పెద్దాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, సీనియర్ నాయకులు బోరిగం స్వామి, పరకాల సీఐ క్రాంతి కుమార్,దామెర కోంకణ అశోక్, స్థానిక నాయకులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యతోనే ఉన్నత అవకాశాలు

ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ వరదారెడ్డి
ఎస్ఆర్ సాట్ క్యూ టెస్ట్‌కి విశేష స్పందన

నవతెలంగాణ-నయీంనగర్

జీవితంలో ఎదగాలంటే మంచి విద్య అవసరమని, విద్యతో ఉన్నత అవకాశాలు పొందడమే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ వరదారెడ్డి అన్నారు. ఆదివానం వడ్డెపల్లిలోని ఎడ్యు సెంటర్‌లో నిర్వహించిన సాట్ క్యూ టెస్టుకి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదారెడ్డి మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్‌లో



పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ టెస్టులో పాల్గొని ప్రతిభకనబర్చిన విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. విద్యతో ఉన్నత అవకాశాలు పొందడమే కాకుండా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని, భారతదేశ విద్యావేత్తలు ప్రపంచానికి మార్గదర్శకులు అవుతున్నారని, భవిష్యత్ తరాలు బాగుపడాలంటే విద్య ఒక ఆయుధం కావాలన్నారు. ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమైందని, జీవితాన్ని మలుపు తిప్పేది ఇంటర్మీడియట్ విద్యేనని అన్నారు. ఈ టెస్ట్‌లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎస్ఆర్ విద్యార్థులు ప్రతి ఏడాది ఐఐటీ, నిట్‌లో అడ్మిషన్ పొందుతు న్నారని, తమ విద్యా సంస్థల్లో పటిష్టమైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృదం నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, సీఈఓ, జోనల్ ఇంచార్జులు, సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో 'తేజస్వి' ప్రతిభ

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ జిల్లా కేంద్రం ప్రశాంత్‌నగర్‌లోని తేజస్వి ఉన్నత పాఠశాలలో నవంబర్ 28నుండి 30 వరకు నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మండల పరిధిలోని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కాట్రపల్లి సీఎస్ఐ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ఆరు ప్రాజెక్టులలో చందునాయక్ ప్రదర్శన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక అయింది. శాయంపేట ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో చదువుతున్న కొమ్ముల కృష్ణవేణి తయారు చేసిన వెస్ట్ మేనేజ్మెంట్ థీమ్, శివరాత్రి



దీవెన రిసోర్స్ మేనేజ్మెంట్ థీమ్‌లలో ప్రతిభ కనబరిచింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి బాసాని విగ్నేష్ రూపొందించిన ప్రదర్శనకు సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించగా, జూనియర్ విభాగంలో 8వ చదువుతున్న మహమ్మద్ అసద్‌అలీ ద్వితీయ స్థానం సాధించారు. ఈ విజేతలకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, విద్యా శాఖ అధికారులు మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ సామ్ జార్జ్, శ్రీలత, వనం వెంకటేశ్వరరావు, గైడ్ టీచర్స్ అనిల్ కుమార్, రంజిత్‌కుమార్, నందుల వెంకటసత్యప్రసాద్, ఎండీ ఆజీముద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సమస్యలకు ఎర్ర జెండానే పరిష్కారం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-నయీంనగర్

పేదల విముక్తికి ఏకైక మార్గం ఎర్ర జెండానే అని,ఎర్ర జెండా పేదలు, కష్ట జీవులకు అలాంబనగా నిలిచిందని, భవిష్యత్తు అంతా ఎర్రజెండాలదేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం చుక్కయ్య అన్నారు. ఆదివారం హనుమ కొండ జిల్లా ఆఫీసు సుంద రయ్య భవన్లో మహాసభ మూడు సు నారాయణ అధ్య క్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై



చుక్కయ్య మాట్లాడుతూ పేదల సమ స్యల పరిష్కారం ఎర్ర జెండాల ద్వారానే అవుతుందని, ప్రజల పట్ల బాధ్యత కలిగిన పార్టీగా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దారి చూపే ఉద్యమాలను బలోపేతానికి దోహదం కానుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన వాగ్దానాలను పక్కన పెట్టి అరకొరగా అమలు చేసి సంబురాలు చేసుకుంటుందని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2023 డిసెంబర్ 9వ తేదీ నుంచి రూ.2,500లు ఇస్తామని హామీనిచ్చిందన్నారు. ఇప్పటి వరకు ఆ పథకం ఊసే ఎత్తడం లేదని, ఈ యేడాదిలో ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.30 వేలు బాకీ పడిందని గుర్తు చేశారు. కేవలం ఎర్ర బస్సు ఉచితం ప్రయాణం అమలు చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేశామని చంకలు గుద్దుకుంటుందని విమర్శించారు. ముందుగా బాకి పడిన రూ.30 వేలు చెల్లిస్తే, ప్రతి మహిళ సొంతగా రూ.30 చెల్లించి బస్సు టికెట్ కొనుక్కోగలుగుతుందన్నారు. మరో వైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేవుడి పేరు చెప్పి ప్రజలను విభజిస్తుందన్నారు. మసీదులు కూలగొట్టి శవాలు ఉంటే ముస్లీలకు ఇస్తామని, లింగాలు ఉంటే హిందువులకు అప్పగిస్తామంటూ చెబుతూ ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగెడుతున్నాడన్నారని, ఇందుకా బీజేపీ అవకాశం ఇచ్చేందటూ ప్రశ్నించారు. లౌకికతత్వానికి పట్టుకొమ్మ, ఉద్యమాలకు కేంద్రం తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ మతతత్వ భావాలను తిప్పికొట్టడానికి జాగ్రత్తగా ఆలోచించాలని సూచించారు. రాష్ట్రంలో పేదలు కష్టాల్లో ఉన్నారని ప్రతి పేదోడి గుడిసె మీద ఎగిరేది ఎర్ర జెండా మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ ,సారంపల్లి లక్ష్మి, ఎం.నారాయణ ,కడారి సుదర్శన్ ,వేరే రవి , అరుణ తదితరులు పాల్గొన్నారు.

హలో బీసీ.. చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీసీ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 5న ఢిల్లీలో చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెగంటి నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కేయూ మొదటి గేట్ వద్ద మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు.



బీసీల డిమాండ్ల సాధన కోసం 5న మహాధర్నా, 6న అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అగ్రవర్ణాల మీద ఉన్న ప్రేమ బీసీలపైన లేదని విమర్శించారు. బీసీలకు ఉద్యోగ అవకాశాలు రాకుండా చేసిన ప్రభుత్వం బీజేపీ అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిసి జన గణన చేపట్టి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు అగ్రవర్ణాలకు అగ్రిమెంట్‌గా మారాయని, బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకుపై నాన్ క్రిమిలేయర్‌తో రిజర్వేషన్‌లో కోతలు పెట్టి బీసీలను అణగదొక్కడం దుర్మార్గమైన చర్య అని, వెంటనే నాన్ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలన్నారు.న్యాయమూర్తుల నియమాకాలలో బడుగులకు అన్యాయం జరుగుతుందని, బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్‌ల్లో పర్సంటేజ్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యునివర్సిటీ రీసర్చ్ స్కాలర్స్ బండి నాగరాజుగౌడ్, శ్రీకాంత్ యాదవ్, అభిరామ్, బోస్క నాగరాజు, కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధగాని మధుగౌడ్, వంశీ, శ్రీనివాస్, జగదీష్, సన్నీ, మురళీ, రోహిత్, తరుణ్, వెంకటేష్, శ్రీధర్, నితిన్, మహేష్, శివాజీ, మహేందర్, పృథ్వీ,తదితరులు పాల్గొన్నారు.

పూనీత అంటోనీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని 2వ డివిజన్ వంగపహాడ్‌లోని పునీత ఆంటోనీ చర్చిలో వితంతువుల క్రిస్మస్ వేడుకలు ఫాదర్ జేరూమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సంద ర్భంగా జెరోం ఫాదర్ మాట్లా డుతూ తల్లిదండ్రులను పిల్లలు భయభక్తులతో భక్తిశ్రద్ధలతో గౌరవించాలని అన్నారు. భర్తలు చనిపోయిన వితంతవులకు ఆదరాభిమానాలు



తగ్గి ఎన్నో బాధలకు గురవుతున్నారని, ఇలాంటి వారిని మనం గౌరవించాలని వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ రోజు వితంతువుల క్రిస్మస్ వేడుకల రోజున వారిని గౌరవించడం ఎంతో శుభదినం అని అన్నారు ఇలాంటి వేడుకలు పునీత అంతోని వారు చర్చిలో ఎన్నడూ జరిగిన విధంగా ఈ వేడుక జరిగిందని తెలిపారు. అనంతరం వితంతువులకు భోజనాలు నూతన వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరుణాపురం ఫాదర్ భాస్కర్ ఆసీస్ స్కూల్ సిస్టర్స్ సంఘ అధ్యక్షులు దోమ కొర్నేల్ (కుమార్) పసుల ప్రసాద్ మందకిషోర్, బొక్క ప్రసాద్, దోమ మురళి,దోమ రాజు, ఆడూరి స్వామి, దోమ విజయ్ కుమార్, పసుల దేవయ్య,పసుల దాస్ శ్యామ్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఊరుగొండలో పేకాడుతున్న వారిని ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఊరుగొండ గ్రామ శివారు పెద్ద చెరువు సమీపంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దామెర ఎస్సై కొంక అశోక్, సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న గొల్లపెల్లి శ్రీనివాస్, సంకెళ్ల సంపత్, జన్ను దయాకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.5460, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక కీప్యాడ్ ఫోన్, 52పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేశారు. పోలీస్ వాహనాన్ని చూసి పారిపోయిన కందికొండ రవీందర్, సాధు మల్లయ్య, నల్ల బాబు, జన్ను కిరణ్, మేడిపల్లి కుమారస్వామి, పసరగొండ, జన్ను రమేష్ మొత్తం తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

విద్యార్థులకు వ్యాచరచన పోటీలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా వియోయోత్సవాలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం మండల విద్యాధికారి లక్ష్మన్ బాబు ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ డే విజయోత్సవ కార్యక్రమం మండల కేంద్రం తాడిచెర్లలో చేపట్టారు. మండలంలోని తాడిచెర్ల, రుద్రారం, వళ్లెంకుంట,పెద్దతూండ్ల,మల్లారం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 8,9,10వ తరగతి చదువుతున్న 29మందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటిల్లో వర్శిని,శ్రీనిధి, సాత్విక, జశ్వంత్ విద్యార్థులకు జిల్లాస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సవేందర్, సంపత్,సిఆర్పిలు సమత, సమ్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-వాజేడు

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా వాజేడు మండలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. మండల విద్యాశాఖ అధికారి హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ చాట్ల ప్రభాకర్, రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



నవతెలంగాణ-భూపాలపల్లి

బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, దానికి ఓటు అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ మేధావుల పోరం నాయకుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీసీలు... రాజ్యాధికారం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బీసీ సంఘం నాయకుడు దాసరి కిరణ్ అధ్యక్షత వహించగా చిరంజీవిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ లను గ్రామస్థాయిలో చైతన్యడమే బీసీ మేధావుల పోరం ఉద్దేశ్యం అన్నారు. బీసీలలోని 134 కులాలను జాగృతం చేసి ఐక్యంగా ఉండేలా ప్రణాళిక బద్ధం గా ముందుకు వెళతామన్నారు. బీసీ సమస్యలను మాట్లాడడానికి చట్టసభ ల్లో ఎక్కువ మంది ఉండాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లలో కేవలం 19మంది మాత్రమే ఉన్నారన్నారు. కేంద్రంలో 65 మంది ఐఏఎస్‌లలో ముగ్గురే బీసీలు ఉండడం దారుణమని అన్నారు. అందుకే కులగణన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం పట్ల బాధ్యతగా మెలగాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు బాలగోని రమేష్, దేవేందర్, సమ్మయ్య, వెంకటస్వామి, కొండయ్య, భాస్కర్, సత్యనారాయణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వెంకటకృష్ణకు ఉత్తమ సేవా అవార్డు



నవతెలంగాణ-టేకుమట్ల

ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా పీహెచ్‌సీ వెలిశాల హెల్త్ అసిస్టెం ట్ వెంకట కృష్ణ అవార్డు అందుకున్నారు. పీహెచ్‌సీ వెలిశాల పరిధి గ్రామా ల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. లేప్రసీ బాధితులను గుర్తించి మందులు అందజేశారు. ఆయన సేవలు గుర్తించి ఉత్తమ సేవా అవార్డు అందజేసినట్టు వెంకటకృష్ణ తెలిపారు.

వసతి గృహాన్ని రాష్ట్ర బృందం ఆకస్మిక తనఖీ



నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల(కేజీబీవీ) ని ఆదివారం రాష్ట్ర బృందం సభ్యులు విశ్వేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కస్తూ ర్బా గాంధీ సిబ్బంది, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పౌష్టిక ఆహారం, రోజువారి మెను, స్టాక్ రిజిస్టర్, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, టాయిలెట్స్ రన్నింగ్ వాటర్, స్కూల్ క్యాంపస్, ఆహార నిల్వలు, కూరగాయలు, వంట సామాగ్రి, తదితరవి తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలు, భోజనం విషయాలపై ఆరా తీశారు. 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజేందర్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజగోపాల్, ఎఫ్ఏఓ మధుసూదన్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న , టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్థాయి వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అధ్యక్షతన పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై ఆదివారం మండలస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొ ని ప్రతిభ కనబరచాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను నేడు జిల్లా కేంద్రంలో జరిగే జిల్లాస్థాయి పోటీలో పాల్గొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావా లన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందిం చారు. ఉపాధ్యాయులు వెంకన్న, చెంచయ్య, శ్రావణి, ఎమ్మార్సీ సిబ్బంది చం ద్రమౌళి, వేణు, సదయ్య, శివకుమార్, అనిల్ కుమార్, వసంత, రాజయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పూర్తిస్థాయిలో లక్నవరం రబీ తైబందీ ప్రకటించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువులో ప్రస్తుతం 30 అడుగుల నీరు నిల్వ ఉన్నందున పూర్తిస్థాయిలో రబీ తైబందీ ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంఘం మండలస్థాయి సమావేశంలో చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. గతంలో 30 అడుగుల నీరు ఉన్న సమయంలో లక్న వరం ఆయకట్టు కింద పూర్తిస్థాయిలో వరి సాగు చేసినట్టు తెలిపారు. అధికారులకు అవగాహన లేకపోతే సంబంధిత రైతులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. గతంలో పనిచేసిన నీటి సంఘం సభ్యులను కూడా సంప్రదించవచ్చని సూచించారు. సన్న రకాలు సాగు చేసిన రైతులకు నిరాశ మిగిలిందని అన్నారు. ఎకరానికి 15 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని చాలామంది రైతులు దిగుబడి రాక నష్టపోయారని అన్నారు. రైతుల శ్రమను నష్టాన్ని గుర్తించి రబీ తైబంది ప్రకటించాలని అన్నారు. ఆయకట్టు చివరి భూములకు సైతం నీరందేలా కాలువలు శుభ్రం చేయాలన్నారు. గోదావరి జలాలతో లక్నవరాన్ని రిజర్వాయర్‌గా మారుస్తామన్న వాగ్దానాలను కాంగ్రెస్ మరిచిపోయిందన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ లక్నవరం చెరువుకు గోదావరి జలాలు అందిస్తామని అందించలేక పోయిందని ,కాంగ్రెస్ పార్టీ అదే తోవలో పయనిస్తుందని అన్నారు. గోదావరి జలాలను లక్నవరం చెరువులోకి మళ్లించి ఆయకట్టు రైతుల కలలను సాకారం చేయాలని అన్నారు. గత సంవత్సరం అధికారుల అనాలోచిత నిర్ణయం వల్ల పంటలు ఎండిపోగా చివరకు మరమ్మతుల పేరుతో సుమారు 7 అడుగుల నీటిని మూడు రోజుల పాటు వృథాగా దెయ్యాలవాగులోకి మళ్లించారని అన్నారు. అన్ని కాలువల పంటలకు నీరందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు మురళి, మల్లారెడ్డి, రాజేష్, సువర్ణ, రమేష్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకులతో కిటకిటలాడిన లక్నవరం



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆదివారం సెలవు దినం కావడంతో లక్నవరం పర్యా టక కేంద్రం పర్యాటకులతో కిటకిటలాడింది. వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండే కాకుండా హైదరాబాద్, ఇతర రా ష్ట్రాల నుండి కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో లక్నవరం పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. పర్యాటకుల వాహనా లు, పర్యాటకులను క్రమబద్ధీకరించేందుకు పస్రా పోలిస్ స్టే షన్ పోలీసులు విధులు నిర్వర్తించారు. స్పీడ్ బోట్ లో షికా రు చేసేందుకు పర్యాటకులు క్యూ కట్టారు. ప్రైవేట్ ఆర్గనై జేషన్‌లో నిర్వహిస్తున్న రోఫ్ వే, ఫెడల్ బోట్, వాటర్ బెలూ న్‌లు పర్యాటకులను ఆకర్శించాయి. సెలవు దినం కావడంతో పలు పాఠశాలలు, కళాశాలలు నుండి బస్సులలో పెద్ద సంఖ్యలో పర్యాటక కేంద్రానికి వచ్చారు. కాగా రెండు వంతెన బ్రిడ్జి వద్ద పర్యాటకుల కోలాహాలం నెలకొంది.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సతనారాయణ రావు
- ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లి

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాలులో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో కళాకారుల నృత్య, నాటక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యానారాయణరావు మాట్లాడుతూ.. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ, పెంపు, 53 వేల ఉద్యోగాలు భర్తీ, ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ పథకం అమలు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలపై కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కళాకారులు నాటక, నృత్యాల రూపంలో ప్రదర్శించడాన్ని అభినందించారు. తెలంగాణ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన కవులు కళాకారుల త్యాగాలను నృత్యాల రూపంలో ప్రదర్శించారని, తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహానుభావుల పోరాటాలను జానపదాల ద్వారా వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు తెలిసేలా చక్కటి కళ జాత ప్రదర్శనలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కళల పాత్ర ముఖ్యమన్నారు. కళా ప్రదర్శనల ద్వారా సామాజిక సందేశాలు ప్రజల హ దయాలకు చేరేలా చేశారన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ఈ నెల 4వ తేదిన పెద్దపల్లి సభలో ముఖ్యమంత్రి గ్రూప్ 4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేసే కార్యక్రమానికి జిల్లా నుండి 101 మంది ఎంపికైనట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళాకారులు నృత్య, నాటక ప్రదర్శనల ద్వారా రాష్ట్ర ప్రగతిని చూపించారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఆర్ఓ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు పునరుత్పాతక ఇంధన వనరుల అనే అంశంపై వ్యాచరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆదివారం సుభాష్ కాలనీ, సింగరేణి కమ్యూనిటి హల్‌లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ప్రశంషా పత్రాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ. కార్యక్రమాలపై ప్రతి రోజు ఒక్కోశాఖ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై వ్యాచరచన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందించినట్లు తెలిపారు. పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పన, ఉచిత విద్యుత్, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పండిట్స్ పీఈటీలకు. పదోన్నతులు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పర్చినట్టు చెప్పారు. గతంలో ముగ్గురు మాత్రమే ఉన్న మండల విద్యాశాఖ అధికారులు ఇప్పుడు ప్రతి మండలానికి ఒకరు చొప్పున 22 మండలాల్లో నియమించినట్టు చెప్పారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని అన్నారు. డీఎస్సీ -2024 కొత్త ఉపాధ్యాయులు నియామకాలు జరిగాయన్నారు. విద్యార్థులకు రెండు జతలు ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్టు చెప్పారు. వసతి గృహ విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు గతంలో కంటే 40శాతం అధికంగా పెంచినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీపీఆర్ఓ శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వంట గదిలో బాధ్యతగా వ్యవహరించాలి

- సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనాథ్

నవతెలంగాణ-భూపాలపల్లి

వంట గదిలో మహిళలు బాధ్యతగా వ్యవహరించాలని సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనాథ్ సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో దేవా గ్యాస్ ఏజెన్సీ, ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మన వంటగది మన బాధ్యత కుకింగ్ జిల్లాస్థాయి కార్యక్రమానికి హాజరై మహిళలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజిత, జిల్లా గ్యాస్ డీలర్ల ప్రసిడెంట్ కంకటి రాజవీరు, దేవా గ్యాస్ డీలర్ బాసాని శ్యామ్ కుమార్, అనిల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ఎంపీఓ శ్రీధర్ రావు, ఎంఈఓ కేశవరావు

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌రావు, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల్లో వివిధ రంగాల క్రీడలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఆదివారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సంర్భంగా ఎంపీఓ శ్రీధర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు నైపుణ్యాలతో అనేక రంగాలలో రాణించాలని సూచించారు. ఎంఈఓ రేగ కేశవరావు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుష్పనీల, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, జడ్పీహెచ్ఎస్ కాటాపూర్ ఉపాధ్యాయుడు జయపాల్, సిఆర్‌పి కళ్యాణి, రమేష్, కోకిల సారయ్య, కేజీబీవీ, మేడారం, ఊరట్టం, కాటాపురం, ఇందిరానగర్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న ప్రభుత్వం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి
- మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



నవతెలంగాణ -ములుగు/గోవిందరావుపేట

విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ గురుకుల బాటలో భాగంగా ములుగు జిల్లాలోని జాకారం, బండారు పల్లి, గోవిందరావుపేట మండలం చల్వాయిలోని సో షల్ వెల్ఫేర్ హాస్టల్, కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న, గోవింద్‌నాయక్‌లతో కలిసి వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా విద్యా శాఖ మంత్రి లేరని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన పై పట్టు కోల్పోయి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చెయ్యాలని కుట్ర చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే గురుకులాల్లో వరుస మరణాలు, ఆహార విషతుల్యం జరుగుతున్నదని ఆరోపించారు. చలికాలం పిల్లలకు దుప్పట్లు ఇవ్వాలన్న సోయి లేదనీ, అందుకే తమవంతుగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసామన్నారు. హాస్టల్స్ పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. డార్మెటరీ లో విద్యార్థులు ప్రశాంతంగా నిద్రించే పరిస్థితి లేదనీ, డార్మెటరి, వంటశాలలు, మరుగుదొడ్లు మాత్రం హ దయ విదారకంగా ఉన్నాయని అన్నారు. కెసిఆర్ ఆనవాళు లేకుండా చేస్తామన్న రేవంత్ రెడ్డి రాజకీయ పంతంతో విద్యార్థుల భవిష్యత్ తో ఆటలాడుతున్నాడని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పది నెలల్లోనే 49మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం, 1200 మందికి పైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా మానవీయ కోణంలో అలోచించి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క రాజకీయ ప్రకటనలు చేస్తూ పిల్లల, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నారని అన్నారు. సీతక్క రాష్ట్రం మొత్తం తిరిగే సమయం ఉందని, కానీ ఆమెను గెలిపించుకున్న సొంత ములుగులో గురుకులాలను సందర్శించే సమయం లేదన్నారు. ఇప్పటికైనా గురుకులాలను పటిష్టం చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కారంపై దృష్టిసారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లకావత్ నరసింహనాయక్, గ్రామ అధ్యక్షులు నాం పూర్ణ చందర్, ప్రధాన కార్యదర్శి బైకని ఓదెలు, అధికార ప్రతినిధి భూరెడ్డి మధు, సీనియర్ నాయకులు బొల్లం ప్రసాద్, కొండ రమేష్, గోదా కనకయ్య, పల్లెపు కుమారు, రాస మల్ల సమ్మయ్య, వడి అశోకు, దున్నపోతుల నాగరాజు, ఎదుల పోషాలు, ఓట్ల మోహన్, కురుసపల్లి విజయ్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదనే ముఖ్యం కాదు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర



నవతెలంగాణ- ములుగు

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువకులతో కలిసి 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విజయోత్సవాల కార్యక్రమాలను 9 రోజులపాటు శాఖల వారీగా నిర్వహించినట్టు ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ప్రతిరోజు 24గంటల సమయంలో ప్రతి రోజు ఉదయం గంటపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. టూ కే రన్ విజయవంతం చేసిన అధికారులను అభినందించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయిలో ఈ నెల 27వరకు వ్యాసరచన పోటీలు నిర్వహించి మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 30న జిల్లాస్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు మండల స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, 2కేరన్‌లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీపీఓ దేవరాజ్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, మండల విద్యాధికారి సామల శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జాకారం సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌కు చేదు అనుభవం



నవతెలంగాణ- ములుగు

దేశ భవిష్యత్తు కర్మాగారాలు గురుకులాలని అందులో విద్యార్థులను మానసికంగా, శారీరకంగా దృఢంగా తీర్చి దిద్దే ప్రదనోపాధ్యాయుడికి చేదు అనుభవం ఎదురైందనీ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు తెలిపారు. ములుగు మండలంలోని సోషల్ వెల్ఫేర్ జాకారం, రెసిడెన్షియల్ పాఠ శాలను పరిశీలించడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు అక్కడి ప్రిన్సి పాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు పట్ల అసభ్యంగా ప్రవర్తించి మొబైల్ లాక్కున్నారని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ఉద్యోగులు వారి వారి విధులను నిర్వహిస్తున్నారని, ప్రగతి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడితే ఉపేక్షించమని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ది దారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పాలడుగు వెంకట కృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ గోవిందరా వుపేట, బుస్సాపుర్, చల్వాయి, మచ్చాపూర్, దుం పెల్లిగూడెం, బాలాజీనగర్ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులు మహమ్మద్ ముషారఫ్ (రూ.45000, గోవిందరావుపేట గ్రామం), పాయం రాజ్యలక్ష్మి(రూ.60,000 బుస్సాపూర్ గ్రామం) అన్నాపురం సదయ్య (రూ.16000/ చల్వాయి గ్రామం), కుమ్మరికుంట్ల సదానందం (రూ. 25000), రూ.44,000 మచ్చాపూర్ (గ్రామం), కె. కీరి (రూ.31,000 బాలాజీనగర్ (గ్రామం), అజ్మీర శారద (రూ.47,500 దుంపెల్లిగూడెం (గ్రామం), రుద్రారపు రాజశేఖర్ (రూ.14,000 చల్వాయి గ్రామం) మొత్తం ఏడుగురు లబ్ధిదారులకు రూ.2, 82,500 విలువైన చెక్కులు పంపిణీ చేశామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన రవి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, సీనియర్ నాయకులు బొనగానీ సారయ్య, తండా క ష?, జుమ్మిలాల్, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, పాడియా రాజు, వాసం బాబు, వాసం కన్నయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్రనాయకులు నాగపురి కిరణ్

రూ.రెండు లక్షల యాభైవేల సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ- నర్మెట్ట

నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్రనాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం నర్మెట్ట మండలం లోని మచ్చు పహాడ్ గ్రామంలో నిరుపేద యాదవ వర్గ కుటుంబానికి చెందిన వేల్పుల రేణుక భర్త రాజయ్య వెన్నుపూస సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, వైద్యానికి పెద్దమొత్తంలో డబ్బులు అవసరం పడగా, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రూ. రెండు లక్షలయాభైవేల ఎల్వోసీ మంజూరు చేయించారు. అట్టి ఎల్వోసీ మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు నాగపురి కిరణ్‌కుమార్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీని మంజూరు చేయించిన మంత్రిపొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కొమరవెల్లి దేవస్థానం అధ్యక్షులు, ముచ్చుపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ గొల్లపల్లి కుమారస్వామి, నర్మెట్ట మండలం మాజీ ఎంపీపీ భూక్య జయరాం, మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి అశోక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నునావత్ రాజ్ కుమార్, మచ్చు పహాడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జడల రమేష్, లోక్య తండ గ్రామ శాఖ అధ్యక్షులు దేవ సింగ్, ఉష్క బై తండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు లాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధు గుప్తా, నియోజవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బుర్ర రాజుగౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరగోని చంద్రయ్య, గొల్లపల్లి బాలచందర్, నాగపురి బాలరాజు, కొంపల్లి రాజు, గుండేటి ప్రసాద్, సంగటి కరుణాకర్, రంగు కొమరయ్య, భావండ్ల యాదం, దస్పురి ఎల్లయ్య, బానోతు రాములు, చింతకింది ప్రవీణ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వ్యాసరచన పోటీలు విజయవంతం



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జిల్లాలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో మండల కేంద్రాలలో పాఠశాల విద్యార్థినివిద్యార్థులకు పునరుత్పాదక వనరులు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి ఎం. రమేష్ ఆదివారం తెలిపారు. జిల్లాలోని 12 మండల కేంద్రాలలో ప్రతి మండలంలో సుమారుగా 100 నుండి 150 మంది విద్యార్థుల చొప్పున మొత్తం 1000 పైగా పాల్గొన్నారన్నారు. వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారికి బహుమతి ప్రదానం చేశారు. అలాగే అందరికీ ప్రజా విజయోత్సవాలలో భాగంగా స్వీట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారులు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

విద్యుద్దీపాలంకరణలో కలెక్టరేట్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, అలాగే అన్ని మండల కార్యాలయాలు విద్యుద్దీపాలతో ముస్తాబయ్యాయి. ఈ క్రమంలో అన్ని కార్యాలయాలు విద్యుద్దీపాలంకరణతో కాంతులీనుతున్నాయి.

నేడు నర్సింగ్ కాలేజ్ వర్చువల్‌గా ప్రారంభం

విద్యార్థులకు ఆటల పోటీలు: కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఈనెల 2న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్‌గా నర్సింగ్ కాలేజీలను ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో జిల్లాకు సంబందించి ఉదయం 11 గంటలకు నర్సింగ్ కాలేజ్ వర్చువల్ ప్రారంభ కార్యక్రమాన్ని మెడికల్ కాలేజ్‌లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అన్ని మండలాల్లో ఎంఈవోల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేట్ స్కూల్స్‌లలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించాలిసిందిగా డీఈవోను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

పాలకుర్తి పీఎస్‌కు కానిస్టేబుళ్ల నియామకం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు పదిమంది పోలీస్ కానిస్టేబుళ్లను నియమిస్తూ వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝూ ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీస్ కానిస్టేబుళ్లు ఆదివారం విధి నిర్వహణలో చేరారు. గత కొంతకాలంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో పాలకుర్తి సీఐ, ఎస్సైలతోపాటు పోలీస్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీస్‌స్టేషన్ లోనే కొన్ని ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆగస్టులో జరిగిన బదిలీలలో పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు బదిలీపై వెళ్లడంతో కొద్దిమంది సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆగస్టు 21న నవతెలంగాణలో పాలకుర్తి పోలీస్‌సర్కిల్‌కు సిబ్బంది కొరత అని కథనం ప్రచురించడం జరిగింది. ఎట్టకేలకు పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు పదిమంది పోలీస్ కానిస్టేబుళ్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు 9 నెలలుగా హైదరాబాద్‌లో శిక్షణను పూర్తి చేసుకుని ఆదివారం పోలీస్ కానిస్టేబుళ్లుగా పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారని ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం.లింగారెడ్డిలు తెలిపారు. పదిమందిలో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారన్నారు.



ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా కైలాసం..

నవతెలంగాణ-లింగాలఘనపురం



వరంగల్, నల్గొండ, ఖమ్మం నియోజకవర్గ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యూటీఎఫ్, టీయూటీఎఫ్ ఉద్యోగ ఉపాధ్యాయ, సంఘాల నా అభ్యర్థిత్వం ప్రకటించినట్లు జంగిటి కైలాసం తెలిపారు. ఆదివారం మండలం లోని నెల్లుట్ల గ్రామ సమీపంలో శ్రీనివాస్ నగర్‌కాలనీలో నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ టీయూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నెల్లుట్ల రవీందర్‌రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే ఉపాధ్యాయులు పీఆర్‌సీ, డీఏలు, బకాయిలు, చెల్లింపు కోసం ప్రభుత్వంతో పోరాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో ఉపాధ్యాయులు ఆర్. వెంకటేశ్వర్లు, బి.రమేష్, గణేష్, ఈర్య వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, హరిశంకర్, జయపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ఉత్సాహంగా 2కె రన్

నవతెలంగాణ-జనగామ

ప్రజలు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు ఆదివారం (డిసెంబర్ 1న) జిల్లాలోని నెహ్రూ పార్క్ వద్ద నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వరకు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్‌ను డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నెహ్రూ పార్క్ నుండి కలెక్టరెట్ వరకు సాగిన 2కే రన్ లో కలెక్టర్, డీసీపీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వాకర్స్, యువత ఉత్సాహంగా రన్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయోవృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని, ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్‌రెడ్డి, డీఏవో రామారావునాయక్, జనగామ ఏసీపీ పార్థసారథి, డీఈఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువత, వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దమ్ము ధైర్యం ఉంటే రాజనామా చేసి ప్రజల్లోకి రా..

అభివృద్ధి కోసం కాదు.. బిడ్డ కోసం పార్టీ మారావు..!

మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ పార్టీ తో గెలిచి బిడ్డ కోసం ఎంపీ టికెట్ తీసుకుని కార్యకర్తలను నమ్మించి మోసం చేసిన కడియం శ్రీహరి నీకు దమ్ము, ధైర్యం ఉంటే రాజీనామా చేసి ప్రజల్లోకి రా అభివృద్ధి కోసం కాదు బిడ్డ కోసం వంద కోట్ల రూపాయలకు అమ్ముడుపోయాయని నీవు నీతి, నిజాయితీ గురించి మాట్లాడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్దాల కోరు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కోసం పార్టీ మారిన అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బిడ్డ కోసం అన్ని ఇచ్చిన కేసీఆర్ మోసం చేసి వంద కోట్ల రూపాయలు తీసుకుని అమ్ముడు



పోయినా నీచమైన వ్యక్తి శ్రీహరి నీతినిజాయితీ కోసం మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నిన్ను గ్రామాల్లో తరిమి కొడుతారన్నారు. ఈసమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్, భాగ్యలక్ష్మి, యాదగిరి, గండి యాదగిరి, శ్రీవారి, అబిద్ శ్రీశైలం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చెడగొట్టు వాన.. పాలకుర్తిలో చిరుజల్లులు..!



ఆందోళనలో ధాన్యం రైతులు

టార్పాలిన్లు అందించడంలో అలసత్వం

నవతెలంగాణ-పాలకుర్తి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం తెలంగాణపై చూపడంతో పాలకుర్తిలో ఆదివారం చిరుజల్లులు కురిసాయి. ఆదివారం వర్షం పడడంతో మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రైతులు ఆందోళన చెందారు. చెడగొట్టు వాన వల్ల నష్టమే తప్ప లాభం లేదన్నారు. చిరుజల్లులకే ధాన్యం రాశులు తడవడంతో ధాన్యంలో తేమశాతం పెరుగుతుందని ఆందోళన రైతుల్లో మొదలయ్యింది. ధాన్యం వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు టార్పాలిన్‌లు (పరదాలు) అందించాల్సి ఉండగా వాటిపై దృష్టి పెట్టకపోవడంతో ధాన్యం రాశులు వర్షానికి తడిచాయని రైతులు వాపోయారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని తడవకుండా కాపాడాల్సిన బాధ్యత నిర్వాహకులకు ఉన్నప్పటికీ అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో ధాన్యం బస్తాలు తడుస్తున్నాయని రైతులు తెలిపారు. తూకం వేసి డంప్ చేసిన ధాన్యం బస్తాలపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులే టార్పాలిన్ (పరదాలు) అందించాల్సి ఉండగా, అలాంటి చర్యలు చేపట్టకపోవడంతో రైతులే తమ సొంత పరదాలతో ధాన్యం బస్తాలు తడవకుండా కాపాడుకున్నారు. అయినప్పటికీ వర్షానికి బస్తాలు తడుస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్లు అందించాలని కోరుతున్నారు.

పునరుత్పాదక శక్తి వనరులను భవిష్యత్తు తరాలకు అందించాలి

ఎంపీడీవో ఆవుల రాములు

నవతెలంగాణ-పాలకుర్తి

పునరుత్పాదక శక్తి వనరులను భవిష్యత్తు తరాలకు అందించి వాతావరణ కాలుష్య నివారణకు ముందడుగు వేయాలని, విస్తృతంగా ప్రచారాలు నిర్వహించాలని ఎంపీడీవో ఆవుల రాములు విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్‌తో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాములు



మాట్లాడుతూ కుళ్లిపోయిన కూరగాయలతో, చెత్తతో విద్యుత్తు ఉత్పత్తిని చేసి భావితరాలకు అందించాలన్నారు. సోలార్ ఎనర్జీ, జల విద్యుత్ శక్తి, గోబర్ గ్యాస్ లాంటి పునరుత్పాదక శక్తులపై దృష్టి పెట్టాలన్నారు. పెట్రోలు, డీజిల్ తరిగిపోయే క్రమంలో వాటికి ప్రత్యామ్నాయంగా పునరుత్పాదక వనరులపై దృష్టి కేంద్రీకరించినప్పుడే మానవాళి మనుగడకు సార్థకత ఉంటుందని తెలిపారు. పునరుత్పాతక వనరుల పట్ల ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. వ్యాసరచన పోటీలకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి 35 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలకు చెందిన షీలా వైష్ణవి మొదటి బహుమతి, కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ పాఠశాలకు చెందిన డి రీతు శ్రీ ద్వితీయ బహుమతి, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఎం.రుచిత, తృతీయ బహుమతి, పాలకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి నాలుగవ బహుమతి అందుకున్నారని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభను కనబరిచిన నలుగురితో పాటు పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, డిక్షనరీలను అందజేశారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఎమ్మార్సీ సిబ్బంది సరేష్, కిషన్, రమేష్ ఉపాధ్యాయులు జూలూరి రమేష్, శ్రీకాంత్, వేణు, ప్రణయ్, దామోదర్, భుజంగరావు, సుధారాణి, స్వప్న, హరీఫ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఆదివారం ఉదయం 10 గంటలకు మండల విద్యా వనరుల కేంద్రం బచ్చన్నపేట నందు హైస్కూల్ విద్యార్థులకు రెన్యూవల్ ఎనర్జీ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని మండల విద్యాశాఖ అధికారి వెంకటరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మీద శక్తిని పెంపొందించడానికి వ్యాసరచన పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో డీపీఎల్ మూర్తి, ఉపాధ్యాయుని తదితరులు పాల్గొన్నారు.

పునరుత్పాదక వనరులే శక్తి కేంద్రాలు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రజపాలన విజయోత్సవాలలో భాగంగా మొదటి రోజు మండల విద్యా శాఖ కొత్తగూడ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాఠశాలలో 'పునరుద్ధరించబడిన శక్తి వనరులు' అంశంపై వ్యాస రచన నిర్వహించారు. ఈకార్యక్రమ లో మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ హాజరై మాట్లాడుతూ భూమిపై సకల ప్రాణులకు జీవనాధారమైన పునరుత్పాదక శక్తి వనరులను కాపాడుకున్నట్లయితే భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుందని అలాగే ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. విజయోత్సవాల సందర్భంగా హాజరైన విద్యార్థులకు, నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు, సీఆర్పీలకు స్వీట్లు పంపిణీ చేశారు. నిర్వహించిన పోటీలలో ప్రథమ బహుమతిని అక్షయ జడ్పీహెచ్ఎస్ పాగుళ్లపల్లి, ద్వితీయ బహుమతిని మధుప్రియ టీటీడబ్ల్యూ ఆర్ఎస్ గర్ల్స్ కొత్తగూడ, తృతీయ బహుమతిని కె.రితిక జడ్పిహెచ్ఎస్ ఎదుల్లపల్లిలు బహుమతులు కైవసం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బత్తులపెల్లి ప్రధానోపాధ్యాయులు సరియా, డి.సుధాకర్, ఎన్.కృష్ణమోహన్, దశరథం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ- లింగాలగణపురం

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గండి రేణుక-అంజయ్య దంపతుల కుమారుడు గండి కళ్యాణ్(20) నవంబర్25వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో తలకు బలమైన తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. చికిత్స కోసం దాతలు సహాయం అందించినా ఫలితం లేకుండా పోయిందని మిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో.. మహాఅన్నదానం..



నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పాలకుర్తిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకొని మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, ఆర్యవైశ్య బాధ్యులు అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజుల సహకారంతో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని దాతలు తెలిపారు. ప్రతి అమావాస్య సందర్భంగా పాలకుర్తిలో పేదలకు అన్న ప్రసాదం అందించాలనే ధృఢ సంకల్పంతో ఆర్యవైశ్యులు ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మారం శ్రీనివాస్ తెలిపారు. అమావాస్య సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని కోరారు. అమావాస్యను పురస్కరించుకొని అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగమళ్ళ సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, సింగ వెంకట్ రాజ్, ఆవిరినేని పోతన రావు, అల్లాడి వాసవీ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తా

అధ్యక్షులుగా ఎన్నికైన గన్నవరం కిష్టయ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులుగా గంధమాల కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రాగిరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్, సహాయ కార్యదర్శిగా ఇరుగు మహేందర్, కోశాధికారిగా కుక్కుడాల పాండురంగం, ఆర్గనైజర్‌గా గుడ్ల మనోహర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య మాట్లాడుతూ భవన కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తాము ముందుండి పరిష్కరిస్తానని, వెల్ఫేర్ బోర్డును ప్రవేట్ సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అమలుపరచాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికుడికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల బతుకున్నంత వరకు కార్డును కొనసాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య, అలువాల ఎల్లయ్య కుకుడాల పుల్లయ్య, అలువాల నాగరాజు, రాగిర్ మురళి, గంధమాల జంపయ్య, టేకులపల్లి సంపత్, కర్రె రవికుమార్ సిద్ధులు, కేశయ్య, కిషన్, జంధ్యాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ కల్నన్ భిక్షపతి ముదిరాజ్

పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాధన తొలి, మలిదశ ఉద్యమంలో వీరోచితంగా పోరాడి తెలంగాణ సాధనే ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన అమరుల వర్ధంతి, జయంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని మాజీ సైనిక వైద్యాధికారి డాక్టర్ మాచర్ల భిక్షపతి ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. మలిదశ ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ డిసెంబర్ 1న ఆత్మార్పణ చేసుకోవడంతో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిక్కుడు రాములు, ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి కట్ల సదానందంతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్నన్ భిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను గత ప్రభుత్వం గుర్తించలేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అధికారికంగా అమరుల వర్ధంతి సభలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో అధికంగా ఆత్మ బలిదానాలు చేసుకున్నది బహుజనులు మాత్రమేనని తెలిపారు. తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రాణాలు అర్పించిన అమరులందరి వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. పోలీస్ కిష్టయ్య స్ఫూర్తితో ముదిరాజ్‌లు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ముదిరాజులకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్న పోలీసు కిష్టయ్య విగ్రహాన్ని నియోజకవర్గ కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోరంతల ఎల్లస్వామి, దాసరి మధు, మాజీ ఉపసర్పంచ్ నీరటి సోమయ్య, నీరటి కొమురయ్య, మామిండ్ల శోభన్, బాలబోయిన నరేష్, రేగుల సోమయ్య, కాశబోయిన సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..



నవతెలంగాణ-కొత్తగూడ

తెలంగాణరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కృషితో రూ. 13.5 కోట్లతో ఆస్పత్రి మంజూరు చేయగా ఉమ్మడి మండల ప్రజలు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి సీతక్క చిత్రపటాలకు ఉమ్మడి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి, అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, మాజీ సర్పంచ్ మల్లెల రణదీర్, లావణ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
సోమవారం డిసెంబర్ 02, 2024 www.navatelangana.com

కార్మిక హక్కుల కోసం పోరాడాలి..

బీసీడబ్ల్యూ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ

కార్మిక చట్టంలో కార్మికులకు రావాల్సిన హక్కులను సాధన కోసం ఉద్యమించాలని బీసీడబ్ల్యూ, సీఐటీయూజిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) అనుబంధ సంస్థ గ్రామ కమిటీ సమావేశం అమీన్ సాబ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రమ నుండి ప్రభుత్వానికి చెల్లించిన పన్నులను సెస్స్ రూపంలో కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డులను పొందాలని కార్మికులకు ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వాలు స్పందించి కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బూష్పాక ముత్తయ్య గ్రామ పాంత, అధ్యక్షులు అమీన్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీడబ్ల్యూ, సీఐటీయూ గ్రామ కమిటీ ఎన్నిక..



బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. బురహాన్ పురం గ్రామ అధ్యక్షులుగా పోసాని శ్రీనివాస్, కార్యదర్శిగా సోమవారపు సైదులు, కోశాధికారిగా గుగ్గిళ్ళ గణేష్, ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ళ ఉప్పలయ్య, సహాయ కార్యదర్శిగా బొబ్బిలి నాగరాజ్, గౌరవ అధ్యక్షులుగా అమీన్ సాబ్, మరో 10 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రతినెల మొదటితేదీన ఈ కమిటీ సమావేశం కావాలని జిల్లా అధ్యక్షులు నూతన కార్యవర్గానికి సూచించారు.

యూటీఎఫ్ మహాసభలకు మానుకోట ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలు ఆదివారం జరగనున్నాయి. ఈ మహాసభకు మహబూబాబాద్ మండలం నుండి కురవికి మహబూబాబాద్ మండల శాఖ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈర్యాలీని జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు బానోతు హరినాయక్‌లు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు మేకల కుమార్, సీనియర్ సభ్యులు ఇమామ్, పంజాల లింగమూర్తి, సభ్యులు ప్రేమ్ కుమార్, రవికుమార్, వీరబ్రహ్మం, రమాదేవి, సునీత, లిఖిత, కోటూరు శ్రీనివాస్, రంజా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలి

జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్

కస్తూరిబా, గిరిజన పాఠశాల, కళాశాల హాస్టళ్ల తనిఖీ..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్ :



కేసముద్రం మండలంలోని మైమూద్ పట్నం సమీపంలో ఉన్న కస్తూరిబా బాలికల హాస్టల్, కేసముద్రం మండల కేంద్రంలో గిరిజన పాఠశాల, కళాశాల హాస్టల్స్‌లను జాతీయ గిరిజన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదివారం సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలోని కనీస వసతుల కల్పన లేదని బాలికలు నానా అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు గిరిజన పాఠశాల హాస్టల్స్‌లో ఒకే గదిలో చదువుకొని అదే గదిలో నిద్రించడం, చదువుకోవడానికి బల్లాలు లేవని విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడాస్థలాలు కూడా ఏర్పాటు చేయాలని, కస్తూరిబా గిరిజన పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని, పాఠశాలలో ఉన్న శానిటేషన్, డిజిటల్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయాలను మంజూరు చేసి బాలబాలికల విద్య దేశ ప్రగతికి ఉపయోగపడే విధంగా మంజూరు చేసి బాలికల విద్యకు దోహదం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి గిరిజన పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, కేసముద్రం తహసీల్దార్ ఎర్రయ్య కేసముద్రం విద్యాధికారి ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో ఆటో యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుగగా నూతన అధ్యక్షుడిగా చెవుల మహేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు ధర్మారం శ్రీను, ఉపాధ్యక్షులుగా ఎండీ.యాకూబ,' ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన శ్రీను, కోశాధికారిగా చిట్టి మళ్ల, వెంకన్న సహాయ కార్యదర్శి ధర్మారపు యాకూబ్, ముఖ్య సలహాదారులు ధర్మారపు వీరస్వామి, సుధాకర్ కార్యవర్గ సభ్యులు పులిగుజ్జ రామచంద్ర, ధర్మారపు శ్రీనివాస్, సంపత్, సయ్యద,' శ్రావణ్ సూరి, బన్నీ శ్రీను, ఆనంద్, సింగారపు యాకయ్య. చంద్రశేఖర్, యాకయ్యలు పాల్గొన్నారు.

మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు మోటార్ ఓనర్లు, డ్రైవర్ల యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా జిలుకర దామోదర్ , గౌరవ అధ్యక్షులుగా మునుకుంట్ల యాకయ్యలు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పొన్నం సంపత్, కోట్ల యాకయ్య ప్రధాన కార్యదర్శిగా బోయిన మల్లేష్, కార్యదర్శిగా మేకల వెంకన్న కోశాధికారిగా పెదగాని సమ్మయ్యలు నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జలగం అశోక్, ఏపూరి నాగరాజు, వడ్లకొండ కుమార్‌లు ఉన్నారు. నూతన యూనియన్ ప్రతినిధులను మాజీ జడ్పీటీసీమంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావులు అభినందించారు. .ఈకార్యక్రమంలో యూనియన్ మాజీ అధ్యక్షుడు వడ్లకొండ కుమార్, భూసాని శ్రీశైలం, ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

నవతెలంగాణ-గార్ల:



ప్రజా పాలన-ప్రజా విజయోత్స వాలలో భాగంగా విద్యశాఖ అధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు పునరుద్ధరింపదగిన శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలను మండల విద్యాశాఖ అధికారి మంకిడి వీరభద్రరావు ప్రారంభించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థులు అనేక పోటీ పరీక్షలకు హాజరవుతూ తమ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను మరింత పెంచుకొని పోటీ పరీక్షలను తట్టుకునే విధంగా విద్యాసామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన ప్రథమ స్థానంలో నిలిచిన గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతికి చెందిన జి.వైశాలి, ద్వితీయ స్థానం పొందిన కస్తూరిబా పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి డి.అక్షయ, తృతీయ స్థానంలో నిలిచిన బీఎస్ఎస్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి జి.విష్ణులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంలు ఎం.శివ, జోగయ్య, జి.భాస్కర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విలేఖరి అస్లాం పాషా మృతి.. బాధాకరం

మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలం సీనియర్ విలేకరి అస్లాం పాషా మృతి చెందడం బాధాకరమని మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు అన్నాడు. ఆయన మృత దేహాన్ని ఆదివారం సందర్శించి పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విలేకరిగా చాలాకాలం ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారానికి కథనాలు రాసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక పెద్ద దిక్కుగా కథనాలు రాసి ఈరోజు ఆయన మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. పాషా కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, నాయకులు కుమ్మరి కుంట్ల మౌనేందర్, యాకయ్య, రవిలు ఉన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి..

సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య

నవతెలంగాణ-కురవి



తట్టుపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసమావేశానికి సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య పాల్గొని మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తారు కాని, వారు జీవించేది మాత్రం గ్రామీణ ప్రాంతంలో పూరి గుడిసెల్లోనే అని, ఇలాంటి వారికి ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ధీకొండ రవీందర్, నారాయణ, వెంకన్న, మురళి, వెంకన్న, దేవేందర్, రాజు, మంగ్య, తదితరులు పాల్గొన్నారు.

చిల్లర కాంటాలతో మోసాలు..?

ఊరురా తిరుగుతున్న దళారీలు..!

రైతన్నలను నిలువున దోచుకుంటున్న వ్యాపారులు

నవతెలంగాణ -మరిపెడ

పత్తి కొనుగోలు కోసం వాహనాలను వెంట వేసుకొని మధ్య దళారీలు ఊరూరా తిరుగుతున్నారు. దీంతో రైతన్నలు బెంబేలెత్తి పోతున్న వైనం మండలంలో నెలకొంది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లో 48 గ్రామాలు, గిరిజన తండాలు ఉన్నాయి. గత సంవత్సరం వరిలో విపరీతమైన దోమకాటు రావడంతో రైతులు వరి వేయడానికి వెనుకడుగు వేశారు. ఈసంవత్సరం పత్తిపై రైతులు మక్కువ చూపినట్లు రైతుల ద్వారా.తెలిసింది. జులై ఆగస్టు నెలలో అతివృష్టి, అనావృష్టికి పత్తి పంటలు పాక్షికంగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. దసరా తర్వాత పత్తి పంట దిగుబడి రావడంతో రైతులు మొదటి రకం పత్తికి అమ్ముకోవాలని సరైన ధర రావాలని కోరుకుంటున్నారు. దీంతో పత్తి వ్యాపారులు చిల్లర కాంటాలతో ఊరూరా తిరుగుతూ రైతులను వలలో వేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. పలువురు దళారీలు రైతుల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతూ రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లు తెలుస్తుంది. చిల్లర వ్యాపారులు తండాలలో తిరుగుతూ బస్తాల మూటలతో కాంటాల్లో పెట్టి జోకుతున్నారని, క్వింటా కొక్కంటికి 30 కేజీల తరుగు పేరుతో మోసం చేస్తున్నారని పలువురు రైతులు "నవతెలంగాణ"తో ఆవేదన వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో మొదటి రకం పత్తికి క్వింటాకు రూ:7520



ధర పలుకుతుండగా, వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొత్త దానికి రూ:6840 ధర పలుకుతుంది. మధ్య ధళారీలు మాత్రం రైతులను మభ్యపెడుతూ మాయమాటలు చెబుతూ కేవలం రూ:6,500 కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఎవరుపట్టించుకోనే పరిస్థితి లేదని వారు ఆరోపించారు. అంతేగాక మరిపెడ పట్టణ కేంద్రంలోని 5 ఐదు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు దుకాణాలు పెట్టి ఎలాంటి లైసెన్స్‌లు లేకుండా రైతులను మధ్య దళారీలు మోసం చేస్తూ అప్పనంగా దోచుకుంటున్నారని పలువురు ఆరోపించారు. రైతులు తెచ్చిన పెట్టుబడులకు పండిన పంటలకు సరసమైన ధర రాక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇంత జరుగుతున్నా మండల అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. చిల్లర కాంటాలను అరికట్టాలని, మధ్య దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మధ్య దళారీలపై చర్యలు తీసుకోవాలి..

కందాల రమేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



చిల్లర కాంటాల పేరుతో రైతులను మోసం చేస్తున్న మధ్య దళారీలు, వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు, అతివృష్టి అనావృష్టి కి పంటలు దిగుబడి రాక తెచ్చిన పెట్టుబడులు తీరక ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక పత్తి కొనుగోలు ప్రక్రియలో కాంటాలలో దోపిడీ జరుగుతున్నా అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, అధికారులు వెంటనే స్పందించాలని, లేనిఎడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయా కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పరిశుభ్రమైన భోజనం అందించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

వసతి గృహాల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. శనివారం రాత్రి, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బారులు, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వసతి గృహం లోని డైనింగ్, హాల్ కిచెన్ షెడ్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్‌ను పరిశీలించారు,



నిరంతర విద్యుత్ సదుపాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు, భోజనం సిద్ధం చేసే నిత్యవసర వస్తువులను స్టోర్ రూమ్‌లో జాగ్రత్తగా పరిశుభ్రంగా భద్రపరచాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పరిరక్షణ పాటిం చాలని, సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు, వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచిస్తూ, నిరంతరం విద్యా ర్థులను, సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు, వసతి గృహంలోని సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు, రాత్రివేళల్లో విష క్రిమి కీటకాలు విష సర్పాలు, రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బానోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం..

సీపీఐ(ఎం) నగర కార్యదర్శి బానోతు సీతారాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో స్థానిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, మహబూబాబాద్ సీపీఐ(ఎం) నగర కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ విమర్శించారు. మహబూబాబాద్ పట్టణం పాత కలెక్టర్ ఆఫీస్ ఏరియా కాలనీ శాఖ సమావేశంలో ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలని, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన కూడా స్థానిక సమస్యలు, హామీలను విస్మరిస్తున్నాయన్నారు. ఇస్తున్న ఒకటి రెండు హామీలను కూడా అరకొరగా ఇస్తూ ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ (కేంద్ర ప్రభుత్వం) కార్పొరేట్ శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తుందని, అలాగే దేశంలో జరిగే ఎన్నికలలో ఈవీఎంలు టాంపరింగ్ జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, వాటిని సమగ్ర విచారణ జరిపి ఎన్నికలలో బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థ తేవాలని డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు హేమా నాయక్, టౌన్ ఏరియా కమిటీ సభ్యుడు తజ్జు శాఖ కార్యదర్శి రాజేష్, సురేష్, నాగేష్, రవి, సత్యనారాయణ, స్రవంతి, బిందు తదితరులు పాల్గొన్నారు..

మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించాలి..



సీపీఐఎం) పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ సమస్యలపై అధికారులు స్పందించి పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలనీలో పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న ఆధ్వర్యంలో మైనార్టీ కాలనీని సందర్శించారు. స్థానిక సమస్యలను గుర్తించి వారితో మాట్లాడారు. ఈసందర్భంగా పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో మైనార్టీ కాలనీలోని స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు ఏర్పాటు చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలో సీసీ రోడ్లు పట్టించుకున్న పాపాన పోలేదాన్నరు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కేంద్రంలో కొన్ని వార్డులలో రాయి చిప్స్ పోసి కొన్ని వార్డులలో మట్టి పోసి మైనార్టీ కాలనీని గాలికి వదిలేసి పట్టించుకోలేదన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే మైనార్టీకాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని సోమన్న డిమాండ్ చేశారు. స్పందిం తచకపోతే దశలవారీగా ఆందోళన పోరాటాల ద్వారా మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సోమన్న హెచ్చ రించారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, పట్టణ కమిటీ సభ్యురాలు పాల్వాయి ఎల్లక్క, స్థానిక ప్రజలు భూపతి వెంకటేశ్వర్లు, కె.యాకూబ్, మారయ్య, చారి, అక్రమ్, నాగోల్ మీరా, ముని, సునీత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన పోటీలు

మండల విద్యాశాఖ అధికారి ఎ.రాందాస్

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన ప్రజా విజయో త్సవాల్లో భాగంగా విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ.రాందాస్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఆదివారం పునరుద్ధరింపదగిన శక్తి వనరులు, అనే అంశంపై మండలస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు చెప్పారు .ప్రథమ స్థానంలో నిలిచిన నెల్లికుదురు మోడల్ స్కూల్ కు చెందిన జి.అక్షయ జిల్లాస్థాయిలో నేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీహెచ్.జీవన్ కుమార్, ఉపాధ్యాయులు జనార్దన్, జీవన్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ఎం.సుధాకర్, సీఆర్పీ బి.వీరస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూర్



విద్యార్థుల్లో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయుల గుర్తించి వెలికి తీయాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామ చంద్రయ్య అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారంగా "ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక పాఠశాలల యాజమాన్యాల నుండి 6 నుండి 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు 'రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్స్ " అంశంపై వ్యాసర పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపబడుతుందని, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మహంకాళి బుచ్చయ్య మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగ సురేందర్‌రెడ్డి, స్థానిక పాఠశాల పాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, ఉపాధ్యాయులు యాకుబలి, స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పైనే ధాన్యం.. వాహనదారులకు ఇబ్బందులు..!

నవతెలంగాణ-పెద్దవంగర:



రోడ్లపై యథేచ్ఛగా ధాన్యం ఎండపోయడం, ఎగపోయడం చేస్తుండడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం రైతులకు కల్లాలు నిర్మించుకునేందుకు సబ్సిడీ ఇస్తుండగా కొంతమంది మాత్రమే వినియోగించుకుంటున్నారు. మండలంలో పెద్ద సంఖ్యలో రైతులు రోడ్లపైనే పంట నూర్పిళ్లు, ధాన్యం ఎండపోయడం చేస్తుండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని ఉప్పెరగూడెం సమీపంలో రైతులు మూలమలుపులు అని కూడా చూడకుండా ధాన్యం ఆరబోస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగలు గాలికి దుమ్ము కళ్లలో పడి ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. రాత్రిపూట పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంది. రోడ్డుపై సగం వరకు ఆక్రమించి ధాన్యం కుప్పలు చేస్తుండడంతో కార్లు, బైకులు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇటీవల జరిగిన ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారు. కాని అధికారులు మాత్రం ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేసి తరువాత పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే చర్యలు

ఎస్సై క్రాంతికిరణ్



రైతులు ధాన్యం రోడ్డు పైనే ఆరబెట్టి, రాత్రి సమయాల్లో కవర్లు కప్పడంతో పాటు వాటిపై రాళ్లు పెడుతున్నారన్నారని దాంతో రాత్రి పూట వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాల లైటింగ్‌కు సరిగా కనిపించక వాటికి తగిలి ప్రమాదాలకు గురవుతారని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల జరిగే ప్రమాదాలను గుర్తించి ఆ రైతులపై చర్యలు తీసుకుంటామన్నారు.

అమరుల ఆశయాల సాధనకు ఉద్యమించాలి..

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

గుండెపుడిలో బయ్యా వెంకన్న 4వ వర్ధంతి సభ

నవతెలంగాణ-మరిపెడ



కార్మిక ఉద్యమ నాయకుడు, ప్రజా సమస్యల కోసం నిరంతరం శ్రమించిన అమరజీవి కామ్రేడ్ భయ్యా వెంకన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని గుండెపుడి గ్రామంలో భయ్యా వెంకన్న నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వెంకన్న స్థూపం వరకు కొవ్వొత్తులతో కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బయ్యా వెంకన్నను స్మరించుకుంటామని, భౌతికంగా మా నుండి దూరమైన మా ఉద్యమంలో ఆయన పోరాట స్ఫూర్తి కనిపిస్తుందని గుర్తు చేశారు. అదేవిధంగా ఆయన వర్ధంతిని భవిష్యత్తులోనూ ఘనంగా నిర్వహిస్తామని మధుసూదన్ తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, కామ్రేడ్ బాణాల రాజన్న, కందాల రమేష్, శాఖ కార్యదర్శులు బోడ పట్ల రాజశేఖర్, ఎస్‌కే.షరీఫ్, నాయకులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న, బయ్య సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన..

నవతెలంగాణ-గూడూరు



మండలం కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, తహసీల్దార్ శ్వేత, మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ లు ఆదివారం సందర్శించారు, కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని, తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని, రూ.500 బోనస్ పొందాలని సూచించారు

మృతుల కుటుంబాలకు హుస్సేన్‌నాయక్ పరామర్శ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన వాంకుడోత్ రామ్‌జ్యోతి నాయక్, దారావత్ శ్రీనివాస్‌లు ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదివారం సాయంకాలం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వాంకుడోతు మోతీలాల్ నాయక్, జిల్లా బీజేపీ నాయకులు నాయిని ధర్మారెడ్డి, చిలుకూరు వెంకన్న, రాష్ట్ర నాయకులు రాంబాబునాయక్‌లు పాల్గొన్నారు.

కుదురుపల్లి వాగులో క్షుద్ర పూజల కలకలం !

భయందోళనలో గ్రామస్తులు

నవతెలంగాణ- మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం కుదురుపల్లి సమీపంలో కుదురుపల్లి వాగులో క్షుద్ర పూజల కలకలం రేకిత్తించింది. ఆదివారం తెల్లవారుజామున వాగులోకి వెళ్లిన కొంతమందికి క్షుద్ర పూజల ఆనవాలు లభించాయి. గతంలో కూడా క్షుద్ర పూజలు చేసిన వారిని గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు. మహదేవపూర్ మండల కేంద్రం బైపాస్ రోడ్ లో పెట్రోల్ బంక్ వద్ద ఇదేవిధంగా క్షుద్ర పూజలు చేశారు. ఇవే కాకుండా మండలంలోని ఎల్కేశ్వరం, ఇతర గ్రామాలలో, కాళేశ్వరం వంటి పుణ్యక్షేత్రానికి వచ్చినవారు క్షుద్ర పూజలు చేస్తున్నారని ప్రచారం. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా క్షుద్ర పూజలతో ప్రజలను భయకంపితుల్ని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్యకర్తల కు అండగా బీఆర్ఎస్ పార్టీ

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దుద్దిల్ల నిశాంత్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించాడు. బీఆర్ఎస్ సభ్యత్వం కింద ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన రూ.2 లక్షల చెక్కును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని రాజాగృహాలో మధుకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పద్దురావు, నారాయణ పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్‌కు ఉత్తమ సేవా అవార్డు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్యకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. పీహెచ్‌సీ పరిధిలో మలేరియా, లెప్రసి, ఫైలేరియా, ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించి ఉత్తమ సేవలు అందిందించినందుకు అవార్డు దక్కింది. అడిషన్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి మధుసూదన్ ఆదివారం జిల్లా కేంద్రంలో ఉత్తమ సేవ అవార్డు, ప్రశంస పత్రం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్, సిబ్బంది అభినందనలు తెలిపారు.

దాన బస్తాల వితరణ



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన రోజా రఘుగౌడ్ దంపతుల కుమార్తె వర్షిత జన్మదిన సందర్భంగా ఆదివారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. రఘు గౌడ్, రోజా దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి పూజలు



నవతెలంగాణ- గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి కాత్యాయని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వా రిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ సతీమణి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కాకతీయులు నిర్మించిన గణపేశ్వరాలయం కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని అన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళ పరి రక్షణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

సామూహిక దీపోత్సవ కార్యక్రమం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం దేవాలయంలో కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగిం చుట నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగింది. దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి, అర్చకులు, సిబ్బంది అందజేశారు.

ఘనంగా పోలిస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-గణపురం

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు స్వరాష్ట్ర సాధనలో ఆత్మ బలిదానం చేసుకున్న తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గణపురం మత్స్యశాఖ చైర్మన్ మల వేణి రాజు, మాజీ చైర్మన్ మునిగాల రమేష్, మత్స్యశాఖ కార్యదర్శి కొంతం గణపతిముదిరాజ్, నాయకులు పరిషబోయిన రాజయ్య, బోళ్ల బాలకృష్ణ, ఒద్దుల రాందాసు, తేలు రామ్ చందర్, పి రవి, లింగయ్య పాల్గొన్నారు.

పోలిస్ కిష్టయ్యకు ఘననివాళు



నవతెలంగాణ-రేగొండ

ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుడు కానిస్టేబుల్ పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్15వ వర్ధంతిని రేగొండ మండల కేంద్రంలో ముదిరాజ్ ఉమ్మడి మండల నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఉమ్మడి రేగొండ గోరికొత్తపల్లి మండల ముదిరాజ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు స్థానిక ఎస్సై ఎస్ సందీప్‌కుమార్, కానిస్టేబుల్ జక్కుల శ్రీధర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని కిష్టయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన కిష్టయ్య మహనీయుడని కొనియాడారు. అనంతరం ప్రయాణికులకు ప్రజ లకు పండ్లు పంపిణీ చేశారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మారబోయిన ధనుంజయ, ఉమ్మడి రేగొండ,గోరికొత్తపల్లి అధ్యక్షులు బమ్మ తిరుపతి, గోరి కొత్తపల్లి యువజన విభాగం అధ్యక్షులు దండబోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిటి సుధాకర్, తిరుమలగిరి, నారాయణపూర్ రామన్నగూడెం, మత్స్యశాఖ అధ్యక్షులు పరుశ రాజన్న, మోటం భద్రయ్య, జంగిటి రవి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు బొజ్జం రవి, నూతన అధ్యక్ష కార్యదర్శులు బొజ్జం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి కేజీబీవీ విద్యార్థినిలు ఎంపిక



నవతెలంగాణ-టేకుమట్ల

చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్మయ గీత శ్లోకాలు జిల్లా స్థాయి పోటీల్లో టేకుమట్ల మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల విద్యా ర్థినిలు ప్రతిభ చాటారు. విద్యార్థులు కే వైష్ణవి(10వ తరగతి), డి శ్రావణి(7వ తరగతి), జి రుత్విక(6వ తరగతి) పాల్గొన్నారు. డి శ్రావణి, కే వైష్ణవి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా రు. జి రుత్విక జిల్లస్థాయి ద్వితీయ బహుమతి పొందారు. ఈ సందర్భంగా చిన్మయ మిషన్ నిర్వాహకులు విద్యార్థులను మెమోరండం అందజేసి సత్కరించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, టీచర్లు అభినందించారు.

కంకర వేశారు.. తారువేయడం మరిచారు.. !

అధ్వానంగా లింగాల రోడ్డు..
వాహన చోదకుల తిప్పలు వర్ణాతీతం
శనివారం సాయంత్రం కారు బోల్తా..
ప్రయాణికులకు తీవ్ర గాయాలు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం పస్రా నుండి లింగాలకు వెళ్లి రహదారి అధ్వానంగా మారింది. గత ఆరు నెలల క్రితం కంకర పోయించిన అధికారులు తారు పోయడాన్ని విస్మరించారు. దీంతో ఏజెన్సీలోని లింగాల రోడ్డుతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. లింగాల స్తూపం నుండి 6 కిలోమీటర్లు అధ్వానంగా ఉంది. రెండు రోజులకు కారు, ఏదో ఒక వాహనం అదుపుతప్పి లోయలో పడుతుంది. ఎంతోమందికి తీవ్ర గాయాలు అవుతున్నాయి. లింగాల ఆర్ అండ్ బి రోడ్డు ప్రయాణం అంటే భయపడే పరిస్థితి నెలకొంది. శనివారం సాయంత్రం ఓ కారు రోడ్డుపై నుండి పల్టీలు కొట్టింది. అంతకుముందు కూడా ఎన్నో కార్లు పల్టీలు కొట్టాయి. తీవ్ర గాయాలపాలై ప్రయాణాచోదకులు అల్లాడిపోతున్నారు. కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారు పనులు మొదలుపెట్టి మధ్యలో నిలిపివేశారు. ఆ తర్వాత ఇప్పటివరకు సంబంధిత కాంట్రాక్టర్ కన్నెత్తి కూడా చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు. రహదారికి వాడిన కంకర్ లేచిపోవడంతో గోతులమయం అయింది. దీంతో అర్థగంట పట్టే ప్రయాణం రెండు గంటలు పడుతోందిన, లింగాల రోడ్డు గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజనులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లింగాల రోడ్డును తారు వేసి మరమ్మతులు చేయాలని వేడుకుంటున్నారు.



సూరారంలో సీసీ కెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో మహదేవపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆదివారం సీఐ రామచందర్ రావు ఎస్ఐ కె పవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు. నిందితులు, అనుమానితులను గుర్తించడంలో, కేసుల చేదనలో ఉపయోగపడతాయన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత గుడుంబాను ప్రోత్సహించవద్దని, ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సూరారం గ్రామ అధ్యక్షులు చల్ల రమేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు తులసి మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం విద్యా దినోత్సవం కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు 'పునరుత్పాదక శక్తి-వనరులు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల ప్రైవేటు హై స్కూల్స్ విద్యార్థినీ విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. మండల విద్యాధికారి బి ప్రకాష్ బాబు హాజరై మాట్లాడారు. నూతన ఆవిష్కర ణలు చేయాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యులు బండం రాజిరెడ్డి మాట్లాడుతూ... పునరుత్పాదక శక్తి వనరులను వాడాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. వీరిని రేపు జిల్లా స్థాయిలో జరిగే వ్యాసరచన పోటీలకు ఎంపిక చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, శరత్, పూర్ణిమ, సులోచన, అన్వర్, దేవేంద్ర ముత్యం, జావేద్, శ్రీనివాస్ సిబ్బంది సుందర్, సమ్మక్క పాల్గొన్నారు

ఆటో కార్మికుల సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మహదేవపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో కార్మికుల సంక్షేమం కోసం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆటో యునైటెడ్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, మంతెన మహేష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఎండి అక్రమొద్దీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సమావేశంలో వారు ప్రసంగించారు. ఆర్టీసీ ఉచిత పథకం వల్ల చనిపోయిన ఆటో డ్రైవర్లకు రూ.25 లక్షలు చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, ఆటో కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం మహాదేవపూర్ ఆటో జేఏసీ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎండి తాజు హుస్సేన్, ఉపా ధ్యక్షులుగా ఎండి సైబుద్దిన్, ప్రధాన కార్యదర్శిగా పొట్లపల్లి రవికుమార్, అధికార ప్రతినిధిగా గంప శ్యామ్, కోశాధికారిగా కారంగుల రాము, కార్యదర్శిగా కుమ్మరి దేవేందర్, ఆరుగురు కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు.

తెలంగాణ ముదిరాజ్ మండల యువజన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా బొజ్జం ప్రవీణ్, సాదు నగేష్

నవతెలంగాణ- రేగొండ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల యువజన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారబోయిన ధనుంజయ నియమించినట్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ముదిరాజ్ మండల యూత్ మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ మండల యువజన సంఘం అధ్యక్షులుగా దుంపిల్ల పల్లి గ్రామానికి చెందిన బొజ్జం ప్రవీణ్‌ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా నగేష్‌ను నియమించినట్టు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మారబోయిన ధనుంజయ తెలిపారు. అనంతరం ప్రవీణ్, నగేష్ మాట్లాడుతూ... పదవి అప్పగించిన జిల్లా నాయకులకు, మండల నాయకులకు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా డైరెక్టర్ బోయిన తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు జంగేటి సుధాకర్, తిరుమలగిరి గ్రామ అధ్యక్షుడు రాజయ్య, రామన్నగూడెం గ్రామ అధ్యక్షుడు రవి, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు సురేష్, గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు తిరుపతి, యూత్ అధ్యక్షులు సంతోష్, నారాయణపురం మత్స్యశాఖ అధ్యక్షులు భద్రయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవి, సాగర్, పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాకేష్



నవతెలంగాణ-రేగొండ

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని సుంద రయ్య విజ్ఞాన కేంద్రాల్లో జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన కాడవవేన రాకేష్ యాదవ్‌ను నియమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ నియామక పత్రాన్ని రాకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ బీసీ ల సమానత్వం, రిజర్వేషన్ల కేటాయింపు, జాతి అభివృద్ధికి సంఘ నాయకుల ఆదేశాల మేరకు కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామంలో మారపల్లి రాజు తల్లి మారపల్లి పోచమ్మ అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందింది. విషయం తెలుసుకున్న ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ, సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్ బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని టేకుమట్ల. రాఘవరెడ్డిపేట గ్రామాలకు చెందిన దూడపాక శ్రీనివాస్ తాత లింగయ్య, టేకుమట్ల మాజీ సర్పంచ్ మాదారపు శ్రీనివాస్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి పరామర్శించారు. మాజీ సర్పంచ్ వంగ కుమారస్వామి, పొలాల సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వంగ ప్రభాకర్, పెరుమండ్ల మొగిలి, ఎల్లబోయిన రాజేందర్, బొల్లు సర్వోత్తమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎండి మొయినుద్దీన్, రాజు, నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో మడికంటి మహేందర్ గుండెపోటుతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర తొలి స్పీకర్, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. బీఆర్ఎస్ ఉద్యమ కాలంలో మడికంటి మహేందర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లెంకల రాజిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోపు బిక్షపతి, మాజీ ఎంపీటీసీ కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ అన్నారపు రాజు, నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, బింగి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.





పదవికే విరమణ... సేవకు కాదు

మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్ రావు

పడవికే విరమణ సేవకు కాదని భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎడ్లపల్లి చిన్నతరహా ప్రాజెక్టు డి1,డి2 కాల్వలపై గ్యాంగ్ మెన్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కొంతే%శీ% బొంద్యాలు దంపతులకు జంగిడిపల్లిలో ఆదివారం ఆత్మీయ సన్మాన సభ నిర్వహించి శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు తనవంతుగా సేవాలందిస్తానని బొంద్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

దళిత బంధు ధర్మయుద్దం మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలం తాడిచర్ల గ్రామంలో దళిత బంధు ధర్మ యుద్ధం మహాసభ కరపత్రాలను మండల ప్రధాన కార్యదర్శి పులి రామన్న ప్రచార కార్యదర్శి మంథని సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 7న కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో జరగబోయే సభకు ఎస్సీ ఎస్టీ, బీసీలు కులాలకు అతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేసేందుకు ప్రభుత్వంపై దళితబంధు సాధన సమితి పోరాటం చేస్తోందన్నారు. సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సలహాదారు సమ్మయ్య, బండి రాజయ్య, రావుల మొగిలి, మహేందర్ పాల్గొన్నారు.

రైతువేదికలో 'రైతు పండుగ'

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం:

కాటారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతుపండుగ కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శాఖ అధికారులు, రైతు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏట పూర్ణిమ, ఏటలు రాజన్న, సరిత, దివ్యజ్యోతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, నాయకు లు కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తపస్ రాష్ట్రస్థాయి ధర్మాగ్రహ దీక్ష విజయవంతం చేయలి

తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమళ్ల వెంకట రమణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్


తపస్ రాష్ట్రస్థాయి ధర్మాగ్రహ దీక్ష విజయవం తం చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమళ్ల వెంకట రమణరావు అన్నారు. ఆదివారం తెలంగా ణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుస్) భూ పాలపల్లి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ములుకల్ల తిరుపతి అధ్యక్షతన జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా త వెంకటరమణరావు హాజరై మాట్లాడుతూ... ఉపా ధ్యాయులకు పెండింగ్ డీఏలు మంజూరు, పెం డింగ్ బిల్లుల చెల్లింపు, పీఆర్సీని తక్షణమే ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో డిసెం బర్ 17న తలపెట్టిన తపస్ ధర్మాగ్రహదీక్షను విజ యవంతం చేయాలని కోరారు. బీజేపీ రిటైర్డ్ టీచర్స్ ఎంప్లాయ్యే సెల్ కో కన్వీనర్ పులి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పచెప్పుతూ వారిని మానసిక వేదన కు గురిచేస్తున్నదని , మధ్యాహ్న భోజన నిర్వహణ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తక్షణమే తప్పించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ప్రభుత్వం 317 జి ఓ బాధిత ఉపాధ్యాయులకు తక్షణమే న్యాయం జరిగేలా సిపిఎస్ ను రద్దు చేసి ఏపీఎస్ ను ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వం ను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి వెంకట రామిరెడ్డి, వివిధ మండల అధ్యక్షా ప్రధానకార్యదర్శి లు గిరిధర్ ఆచార్య శ్రీ బండారి రమేష్, మండ శ్రీనివాస్ గౌడ్,శ్రీ కె.లక్ష్మయ్య, రవీంద్ర నాథ్, తదితరులు పాల్గొన్నారు.

హలో మాల...చలో సింహాగర్జనకు తరలిన నాయకులు









నవతెలంగాణ-మల్హర్‌రావు

హలో మాల..చలో హైదరాబాద్ మాలల సింహగర్జన సమావేశానికి మాల మహానాడు మంథని నియోజకవర్గ కో కన్వీనర్ బండి రాజయ్య, మండల కన్వీనర్ పసుల పోచయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు పలు గ్రామాల నుంచి ఆదివారం అధిక సంఖ్యలో వాహనాల్లో తరలి వేల్లారు. మండల మహిళ కన్వీనర్ రావుల కల్పన మొగిలి, మండల కో కన్వీనర్ బండి స్వామి, రావుల అంజనేయులు, కొండ్ర సారయ్య, రమేష్, నరేశ్, సాగర్, బండి సుధాకర్, బండి రనధీర్ రావు.జంజేర్ల స్వరూప, దండు కల్పన, కాలువ దేవక్క, వెల్పుల రన్న లక్ష్మి, సాగర్, ప్రశాంత్, నరేష్, పాల్గొన్నారు.

గణపురం : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన సభకు మాల సంఘం జిల్లా నాయకుడు, సభ ఇంచార్జ్ ముప్పిడి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం గణపురం మండలం నుంచి పెద్దఎత్తున తరలివెళ్ళారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనాభా మాలలదేనని, రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షలు మంది మాలలు ఉన్నారని, తమ జాతి ఆత్మగౌరవం కోసం, హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం మాలలంతా రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు తరిలి వెళుతున్నట్లు చెప్పారు. మాల సంఘం మండల నాయకులు రేవెల్లి వెళ్లి హరిప్రసాద్, గుండు నారయణ, బొల్లం రాజేందర్, గంపల రాజయ్య, పోతుల విజేందర్ గంపల వేణు, గంపల విజేందర్, గంపల శ్రీకాంత్, సాంబయ్య, మునేందర్, శంకరయ్య, గంపల స్వామి, రాజమౌళి, మధుకర్ తదితరులు ఉన్నారు.

టేకుమట్ల : హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు టేకుమట్ల మండల రెండు బస్సులలో వివిధ గ్రామాల నుండి మాల సోదరులు తరలి వెళ్లారు. మండల అధ్యక్షులు కొండ్ర ఓదెలు, మండల కన్వీనర్ బీ గంధం సారయ్య కిష్టస్వామి, రాజీరు, విక్రమ్, మొగిలి, తిరుపతి. దామోదర్, రవీందర్, కుమార్, రాజనర్సు, సుదర్శన్ మొగిలి, రాజేందర్ తరలివెళ్లారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం డిసెంబర్ 2, 2024
www.navatelangana.com

మంత్రాలు మూఢనమ్మకాలపై అవగాహన

నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు



మంత్రాలు మూఢనమ్మకాలు ప్రజలు నమ్మి మోసపోవద్దని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో మంత్రాలు మూఢనమ్మకాలు సైబర్ క్రైమ్ వివిధ అంశాలపై అవగాహన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలను మోసగాళ్ల చేతుల్లో మోసపోవద్దని కళాబందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కొంతమంది ఏదో పేరు చెప్పుకొని మనల్ని మోసం చేయడానికి వస్తున్నారని అలాంటి వారిని నమ్మి ఎవరు కూడా ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అవ్వాన కలిగి ఉండి ఎవరి వారే బాధ్యతగా ప్రవర్తించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం ఈ గ్రామస్తులు నిర్వహించుకోవడం శుభోదయం ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటరెడ్డి రవీందర్ తో పటు గ్రామస్తులు ఉన్నారు.



సీఎం, రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే నాయిని కృషి వల్లే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్

నవతెలంగాణ ఎన్జీఓఎస్ కాలనీ

సీఎం, రేవంత్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్‌ను మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్ అన్నారు. ఆదివారం కాజీపేట మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టం 2014లో చట్టంలో పొందుపరిచి ఏ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో పనులు ప్రారంభించాలని చట్టం చేశారని, 2009లో ఆనాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో రైల్వే మంత్రి మమత బెనర్జీ ఆధ్వర్యంలో కాజీపేటకు రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ మంజూరు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటయ్యాక పదేండ్లు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందంతో రైల్వే పరిశ్రమను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాజీపేట బస్టాండ్ నిర్మించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ రైల్వే ప్లాట్‌ఫార్మ్ పెంచాలని, బోడగుట్ట రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, ఫాతిమా నగర్ కాజీపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు సహకరించాలని, కాజీపేట మెయిన్ రోడ్డు నుండి డీజిల్ కాలనీ వరకు ఫాతిమా బ్రిడ్జ్ వరకు రైల్వే స్థలంలో చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని కాజీపేట రైల్వే పరంగా నిర్లక్ష్యానికి గురైన అన్ని అంశాలను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పట్టుదలతో రైల్వే జీఎంను, డిఆర్ఎంను పలుమార్లు కలిసి వినతిపత్రం సమర్పించిన విషయాలను గుర్తు చేశారు. ఈ సమావేశంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్జర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల ఉపేందర్, తమ్మడి మధు మానస, ఇప్ప శ్రీకాంత్, క్రాంతి భరత్, అలీం, బబ్లు, ఇమ్రాన్, మహమ్మద్ అబ్దుల్ షబ్బీర్ (తబు), లక్ష్మణ్ రాకేష్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్‌గా రాజేందర్

నవతెలంగాణ కేసముద్రం రూరల్



ఈ నెల 3 నుండి 8 వరకు అస్సాం రాష్ట్రంలో గౌహతి నగరంలో సంజయ్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరగబోయే యూనెక్స్ సన్ రైస్ గౌహతి మాస్టర్స్ బ్యాడ్మింటన్ అంతర్జాతీయ పోటీలకు కేసముద్రం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్గా ఎంపికయ్యాడని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్, డాక్టర్ పి రమేష్ రెడ్డి తెలిపారు .రాజేందర్ గతంలో అనేక జాతీయ, అంతర్జాతీయ బ్యాట్మెంటన్ పోటీల తో పాటు ప్యారిస్ ఒలంపిక్ లో కూడా న్యాయ నిర్ణీతగా వ్యవహరించాడని తెలిపారు. ఎంపికైన రాజేందర్ ను మహబూబాబాద్ జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి తో పాటు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మోహన్ రావు, డి నాగ కిషన్, శ్యామ్ కుమార్, శ్రీధర్, కిషోర్, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి ,శంకర్, మురళి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఎమ్మెల్యే చే విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ మండల స్థాయి పోటీలకు హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మొదటి రోజు విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలను హనుమకొండ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారి యందు నిర్వహించారు. ఈ పోటీలకు సుమారు 150 మంది విద్యార్థులు పలు పాఠశాలల నుండి హాజరు అయినారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞానము ఆర్జించడం ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరగలుగుతారని, నిరంతరము అధ్యయనము సాగిస్తూ ఇలాంటి పోటీలలో పాల్గొనాలని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము పాఠశాల విద్యార్థులు, పాఠశాలల మౌలిక వసతులకు అత్యధిక ప్రాధాన్యత అందిస్తోందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అవసరాలు తీరుస్తోందని ఆయన తెలిపారు. మండల స్థాయిలో జరిగిన పోటీలకు పెద్ద మొత్తంలో విద్యార్థులు హాజరు కావడం సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. మండల స్థాయి వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ , హనుమకొండ కు చెందిన వి.వర్ష పొందారు. ద్వితీయ బహుమతి సుబేదారి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అంకిత పొందారు. తృతీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి కి చెందిన విద్యార్థి జి.నందిని పొందారు. హనుమకొండ మండల నోడల్ అధికారి, సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోతు నెహ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనస్తు, నోటు పుస్తకాలు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, ఉపాధ్యాయులు సురేష్ సిఆర్పి ఉమాదేవి, షఫీ, ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ అజయ్, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మహిళకు సన్మానం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



మండలంలోని అమ్మపురం గ్రామానికి చెందిన లింగాల దివ్య ను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆదివారం సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్ డిఆర్ఎస్ కాలేజీలో బీడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకుని ఏ ఆర కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి ట్రైనింగ్ కంప్లీట్ చేసుకుని ఉద్యోగంలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్వేత, జాయింట్ సెక్రెటరీ మడిపిద్ది సంధ్యకుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చేనేత కార్మికుడు మృతి

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు బలభద్ర చంద్రమౌళి (80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను పద్మశాలి సంఘం రాష్ట్ర రాపోలు రామ్మూర్తి, గజ్జల దామోదర్, పేరాల నాగభూషణం, రాపోలు సురేష్, స్థానిక నాయకులు డాక్టర్ బలబద్ర వెంకన్న రాష్ట్ర జిల్లా నాయకులు పరామర్శించారు.

పోలీస్ కిష్టయ్య జయంతి,వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ డిమాండ్

అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ కృష్ణయ్యకు ఘనంగా నివాళులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. హనుమకొండలోని అదాలత్‌లో గల అమరవీరుల స్థూపం వద్ద వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్ష, కార్యదర్శులు బయ్య స్వామి, పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్న ఉద్యమాన్ని చూసి, చలించిపోయి, తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడయ్యారని, అలాంటి ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంక్ బండ్‌పై కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా ప్రకటించాలని అన్నారు.కార్యక్రమంలో బుస్సా మల్లేశం, చొప్పరి సోమయ్య,ఎన్నార్ రాజకుమార్,దువ్వా నవీన్, చుంచు కృష్ణ, పిట్టల రమేష్, భయ్యా శోభన్, ఇప్ప సాంబమూర్తి, కోరబోయిన రవి,పులి విక్రం,ప్రభాకర్, రోగుల సతీష్,పుట్ట మహేందర్, సంగారబోయిన ఉమేష్, వాసు, రాజు,శేఖర్, శివ, దేవేందర్, హరికష్ణ, అశోక్,గోపి,అనురాధ, మహేందర్, విజేందర్, నరేష్, కనకరాజు, రమేష్, చంద్ర, మధుసూదన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | డిసెంబర్ 02 2024 | www.navatelangana.com

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలందిచాలి

నూతన ఉపాధ్యాయులకు సన్మానం..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. తాజాగా డీఎస్సీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన పలువురుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో సత్కరించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన మాచర్ల మమత, కోట తేజస్విని, వల్లపు స్రవంతి, గుండ్ల అనుష, కూరపాటి అనిత, పోతుకునూరి వినోద్ కుమార్, అనబత్తుల సందీప్, గుండ్ల మురళి లను శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వల్లపు యాకేందర్, నాయకులు గద్దల మధు, గద్దల వెంకటేష్, రావుల రణధీర్‌రెడ్డి, బొంపల్లి రాము, చిన్న అబ్బయ్య, సారయ్య కె.రమేష్, బుద్ధారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు



మల్లేష్, ప్రసాద్‌ల అమరత్వం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

నల్లు సుధాకర్‌రెడ్డి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-కురవి

కమ్యూనిస్టు నాయకుల అమరత్వం బడుగు బలహీన వర్గాల ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సీపీఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాల యంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్‌ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై విద్యార్థి యువజన రంగాలలో అనేక పోరాటాలకు సారథ్యం వహించి పార్టీ రాష్ట్ర నాయకులుగా ఎదిగి సీపీఐ బలోపేతానికి ఎనలేని కృషిచేసి ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం పార్టీకి తీరని లోటని, వారి ఆలోచన విధానాలను, ఆశయాలను, అమలుపరచడానికి కమ్యూనిస్టు శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, తురక రమేష్ కన్నె వెంకన్న, దూది కట్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ..



నవతెలంగాణ-ఇనుగుర్తి

గ్రామీణ క్రీడాకారులు ఆటలలో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని క్రీడాకారులకు కబడ్డీ కిట్లను నామాల మహేష్ యాదవ్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని చిన్న ముప్పారం గ్రామంలో యాదవ క్రీడాకారులకు గ్రామానికి చెందిన నామాల మహేష్ యాదవ్ 18 మంది క్రీడాకారులకు రూ.15 వేలు విలువగల క్రీడాకిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న క్రీడాకారులు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో యాదవ పెద్దలు కట్టమల్లు, సుధాకర్ జగన్‌గౌడ్, బోల్ల అనిల్, నరసింహ, యాకన్న, అనిల్, శ్రీనివాస్, రాజు, ఉమేష్, లింగయ్య, మహేష్, హరీష్, అశోక్, సంతోష్, వీరన్న, సాయి, అరవింద్, గణేష్, యాకంబ్రం క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో.. ఎయిడ్స్ దినోత్సవం

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని,



ఎయిడ్స్ వ్యాధి ఎక్కడ పుట్టింది, ఎలా పుట్టింది, దానిని ఏ విధంగా వ్యాప్తి చేస్తున్నారు, ఏ విధంగా నిర్మూలించాలన్నటువంటి విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక



నవతెలంగాణ- మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కబడ్డీ సెలక్షన్ ట్రయల్స్ లో కబడ్డీ జట్టును ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి సభాధ్యక్షత జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి విశిష్ట అతిథులుగా రూరల్ సబ్ ఇన్స్‌పెక్టర్ దీపికారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా డీఈఓ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని బాగా ఆటలు ఆడే వాళ్లే చదువులో వాళ్లే ప్రథమన స్థానంలో ఉంటారని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే కబడ్డీ క్రీడల్లో మన మహబూబాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించాలరాంరకె, ఎస్సై మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా క్రీడలలో రాణించాలని అప్పుడే సమాజంలో మహిళలకు ఉన్నత స్థానం సాధిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంద వీరన్న, మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ బానోత్ చాంప్లా నాయక్, ఉపాధ్యక్షులు తోట ఏకాంబరం, గంధసిరి శ్రీనివాస్‌యాదవ్, రసమల్ల అనిల్, పెసర అఖిల్, నూకల అన్వేష్, మహమ్మద్ ఇమామ్, మడతపల్లి శ్రీను యాదగిరి, శశివర్ధన్, పద్మ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పునరుద్ధరింపదగిన శక్తి వనరులు అనే అంశంపై ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో మండలంలోని పెద్దవంగర, అవుతాపురం, వడ్డెకొత్తపల్లి, బొమ్మకల్, చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పెద్దవంగర ఉన్నత పాఠశాలకు చెందిన ఎండీ అఫ్సర్ ప్రథమ స్థానంలో నిలవగా, మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతి అందజేశారు. నేడు(సోమవారం) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో అఫ్సర్ పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అంజయ్య, సురేంద్ర కుమార్, సురేష్, సింహాద్రి, సత్యవతి, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్‌లు పంపిణీ..

నవతెలంగాణ-చిన్న గూడూరు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మహబూబాబాద్ సూపర్ లీగ్ సీజన్-2 కి చిన్న గూడూరు మండలం నుంచి ఆడుతున్న క్రీడాకారులకు డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఆదివారం టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజుల్లో చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని, మానసిక ఆనందాన్ని వర్తింపజేస్తాయని, శారీరక ధృఢత్వం పెరుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతిఒక్కరూ ఒక ప్రత్యేక క్రీడాకారిగా గుర్తింపు తెచ్చుకోవాలని, మండల స్థాయి, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు గౌతం, మనోజ్, మురళి, రాకేష్, శ్రీకాంత్, యాసీన్, ప్రకాష్, సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





కస్తూరిబా గాంధీ బాలికలకు శానిటరీ, నాప్కిన్స్ పంపిణీ..

నవతెలంగాణ-తొర్రూరు

వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా చింతల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు, ప్రజలందరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా బాలికలకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్స్‌ను అందజేశామన్నారు. టీచర్స్ క్లబ్ సేవే మార్గం- సేవే లక్ష్యంగా పనిచేస్తుందని దానిలో భాగంగా కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్, కోశాధికారి ఎద్దు వెంకన్న, డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్, బాతుక బుచ్చి రామయ్య, కొలుపుల శ్రీనివాస్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు మనెమ్మ, సబిత, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

తృటిలో తప్పిన ప్రమాదం..

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని పాత తండాకు చెందిన ఇస్లావత్ లచ్చిరాం తన వ్యవసాయ పొలంలోని గడ్డిని ట్రాక్టర్ సహాయంతో తరలిస్తుండగా మార్గంలోని కోమటిపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ వెంటనే కల్వాల గ్రామం వైపు మర్లించి లిఫ్ట్ సహాయంతో గడ్డిని కిందికి పారదోలాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామంలోని కరెంటు వైర్లను సరిచేయాలని విద్యుత్ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.



కువైట్ విమానాశ్రయంలో భారతీయుల అవస్థలు



కువైట్: ముంబయి నుంచి ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్‌కు బయల్దేరిన గల్ఫ్ ఎయిర్ విమానం కువైట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దీంతో ఇందులో ప్రయాణిస్తున్న భారతీయులు కువైట్ విమానాశ్రయంలోనే చిక్కుకుపోయారు. అమెరికా, ఇంగ్లండ్ పాస్‌పోర్టులు కలిగిన వారికి మాత్రమే హోటల్ సదుపాయాలు అందించడంతో ఆహారానికి, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాదాపు 13 గంటలకు పైగా 100 మంది భారత్, పాక్‌కు చెందిన పౌరులు విమానాశ్రయంలో చిక్కుకొని తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ఎయిర్‌పోర్టు అధికారులతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వ్యవహారంపై కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ప్రయాణికులకు కలిగిన తీవ్ర అసౌకర్యాన్ని గల్ఫ్ ఎయిర్ దృష్టికి తీసుకెళ్లి వసతి కోసం ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొంది.

ఆల్మండ్స్‌తో రోగనిరోధక శక్తి బలోపేతం

హైదరాబాద్: కాలానుగుణ మార్పులతో, రోగనిరోధక శక్తి తరచుగా బలహీనపడుతుంది, దానిని బలోపేతం చేయడానికి సహజ మార్గాలను అనుసరించడం చాలా అవసరం. రోగనిరోధక శక్తిని ప్రభావవంతంగా మెరుగుపరుచుకోవటానికి పోషకాహార నిపుణులు రితికా సమద్దర్ మీ దినచర్యలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. అటువంటి సూపర్‌ఫుడ్‌లలో ఒకటి కాలిఫోర్నియా బాదం, ఇందులో 15 ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వైవిధ్యమైనప్పటికీ, సంపూర్ణమైన ఆహారంగా, బాదం పోషకాహారం యొక్క పవర్‌హౌస్‌గా నిలుస్తుంది. ఏదైనా భోజనం, చిరుతిండి లేదా డైట్ ప్లాన్‌లో చక్కగా సరిపోతుంది. కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి, ఇవి సమతుల్య రోజువారీ ఆహారానికి అద్భుతమైన తోడ్పాటును అందిస్తాయి.

ఇనార్బిట్ మాల్ లో సైన్స్ ఫెస్ట్

హైదరాబాద్: ప్రత్యేకంగా పిల్లల కోసం రూపొందించిన ఒక ఉత్తేజకరమైన మరియు ఇంటరాక్టివ్ సైన్స్ ఫెస్టివల్ 'ది సైన్స్ ప్లేగ్రౌండ్'ను నిర్వహించినట్లు ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ వెల్లడించింది. ఈ ఉత్సాహభరితమైన కార్యక్రమం విజ్ఞానశాస్త్రంలోని అద్భుతాలను సరదాగా, ఆకర్షణీయంగా అన్వేషించడానికి చిన్నారులను ఆహ్వానించింది. చిన్నారుల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కార్యక్రమాలు , వర్క్‌షాప్‌లు మరియు ఆహ్లాదకరమైన ప్రయోగాలపై దృష్టి సారిస్తూ, ఈ కార్యక్రమం పిల్లలకు మరియు వారి కుటుంబాలకు సంతోషకరమైన అనుభూతిని కలిగించింది. మాల్ యొక్క అట్రియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్సుకతను రేకెత్తించడం మరియు సృజనాత్మకతను ప్రోత్సహించడం వంటి అనేక రకాల కార్యకలాపాలు భాగంగా ఉన్నాయి . స్నేక్ బబుల్స్ తయారు చేయడం, సెల్ఫ్ ఇన్‌ఫ్లేటింగ్ పప్పెట్‌ను రూపొందించడం మరియు డబ్బా రాకెట్‌లతో ప్రయోగాలు చేయడం వంటి వివిధ రకాల డిఐవై సైన్స్ ప్రాజెక్ట్‌లలో లీనమైన చిన్నారులలో అంతర్గత ఐన్‌స్టీన్‌ను బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. అన్ని వయసుల వారికి సుసంపన్నమైన అనుభవం అందిస్తూనే, పిల్లలకు సైన్స్ మరియు ఆవిష్కరణపై లోతైన ఆసక్తిని పెంపొందించడంలో సహాయపడింది. ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ ఎల్లప్పుడూ కుటుంబ వినోదం కోసం ఒక గమ్యస్థానంగా ఉంది మరియు 'ది సైన్స్ ప్లేగ్రౌండ్'తో పిల్లలకు మరియు కుటుంబాలకు మరపురాని అనుభవాలను అందించాలనే దాని నిబద్ధతను కొనసాగించింది.

ఆల్కెమీ 5వ ఎడిషన్‌ను ఆవిష్కరించిన "చివాస్ లక్స్ కలెక్టివ్"

హైదరాబాద్: విభిన్న స్పందనలతో ప్రభావవంతమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న చివాస్ ఆల్కెమీ... ఆధ్వర్యంలోని 5వ ఎడిషన్ నగరం వేదికగా అత్యంత వైభవంగా ఆవిష్కృతమైంది . ఇది లగ్జరీ, క్రియేటివిటీలకు సంబంధించిన మూలాలను అన్వేషించే 'క్రిసాలిస్' కళాత్మక ప్రదర్శన. ఇది కళ, సృజనాత్మకత యొక్క ఆధునిక వైభవాన్ని మరింత ప్రకాశవంతంగా ప్రదర్శిస్తూ, సృజనాత్మకతను ఉత్కంఠభరితమైన దృశ్యంగా చూపించింది. ఇందులో భాగంగా క్రాఫ్ట్, ఆర్ట్, ఫ్యాషన్, ఎంటర్టైన్మెంట్ రంగాలకు చెందిన ప్రముఖ ఆల్కెమిస్ట్‌లతో చేతులు కలిపి.., చివాస్ లక్స్ కలెక్టివ్ ఆల్కెమీ ఆధ్వర్యంలోని వినూత్నమైన అసాధారణ నైపుణ్యాలకు కళాత్మకతను అద్దింది. లగ్జరీ, రాజసానికి ప్రతీకగా నిలిచిన హైదరాబాద్‌లో సృజనాత్మకతను పునర్నిర్వచిస్తూ విలాసాన్ని ఆస్వాదించే సరికొత్త వేదిక ఆవిష్కృతమైంది. నగరంలోని చారిత్రాత్మక వేదికగా సాయంత్రం వేళ సంపన్నతతో నిండిన కళా సృష్టికి నిదర్శనంగా నిలుస్తూ, క్లిష్టమైన కళాత్మక మూలాలకు అద్భుతమైన అన్వేషణగా ముగిసింది.

ఇండియా, యూకే, యూఎస్‌ఏలలో బ్రేక్‌త్రూ 2024 కోసం ఎంపికైన వ్యక్తులను వెల్లడించిన బాఫ్టా

హైదరాబాద్: నెట్ ఫ్లిక్స్ మద్దతుతో బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్టా) చలనచిత్రం, టెలివిజన్, గేమ్ పరిశ్రమల నుండి తమ బాఫ్టా బ్రేక్‌త్రూ ఇండియా 2024 కోహార్ట్ కోసం ఎంపిక చేసిన తొమ్మిది మంది వర్ధమాన ప్రతిభావంతుల జాబితాను ఆవిష్కరిం చింది. బాఫ్టా తన యుకె, యుఎస్‌ఏ, భారతదేశ భాగస్వాములను ఏకకాలంలో పరిచయం చేసింది. ప్రపంచవ్యాప్తంగా 43మంది ప్రతిభావంతులైన వ్యక్తులు ఎంపిక చేయబడ్డారు. ఈసందర్భంగా బాఫ్టా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేన్ మిల్లిచిప్ మాట్లా డుతూ... బాఫ్టా బ్రేక్ త్రూ ఇప్పుడు దాని 11వ సంవత్సరంలో, చలనచిత్రం, ఆటలు, టెలివిజన్లో పనిచేస్తున్న వర్ధమాన, ప్రతిభావంతులైన సృజనాత్మక అభ్యాసకులను ఎంపిక చేసిందన్నారు. ఈ సంవత్సరం తాము కాస్టింగ్ డైరెక్టర్లు, నిర్మాతలు, రచయితలు, ప్రదర్శకులు, ప్రధాన కళాకారులు, సినిమాటో గ్రాఫర్లు, లీడ్ డెవలపర్లు, మరెన్నో అద్భుతమైన జాబితాను కలిగి ఉన్నామన్నారు. నెట్ ఫ్లిక్స్ అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. బాఫ్టా బ్రేక్‌అరీ ఇండియా అంబాసిడర్ అండ్ జ్యూరీ చైర్ గునీత్ మోంగా కపూర్ మాట్లాడు తూ... భారతదేశంలో సృజనాత్మక ప్రతిభకులోటు లేదని మరోసారి నిరూపించిందన్నారు. ఈ సంవత్సరం ఎంపికైన అభ్యర్థుల నైపుణ్యాన్ని మెరుగు పర్చడానికి బాఫ్టా బ్రేక్‌అరీ అవకాశాలను ఎలా ఉపయోగిం చుకుంటుందో చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా మన్నారు. నెటిక్స్ ఇండియా కం టెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ... సృజనాత్మక ప్రతిభ తదుపరి తరంగాన్ని కనుగొనడంలో, పెంపొందించ డంలో బాఫ్టాకి వరుసగా నాల్గవ సంవత్సరం మద్దతు అందిస్తున్నామ న్నిరు. ఈ సంవత్సరం ఎంపికైన వారికి అభినందనలు అన్నారు.

డిసెంబర్ 6 నుంచి గోవాలోని వాగేటర్లో ఇండియా బైక్ వీక్

ముంబయి: గల్ఫ్ సింట్రాక్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియా బైక్ వీక్ కు రంగం సిద్ధమైంది. 11వ సారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ లో సరికొత్త అనుభవాలు ప్రతీ ఒక్కరికి అందించేందుకు ఉన్నాయి. ఇందుకోసం ఒక్కరినీ స్వాగతిస్తున్నాము, ఇక్కడ అందరూ ఒక్కటే." ఆహ్వానిస్తున్నాము. ఈ సీజన్లో, "నెక్ట్స్ చాప్టర్ " యొక్క ఫీచర్ గా, మేము రెండు ఎఫ్‌ఎంఎస్ సిఐ అనుబంధ రేసులతో గ్రారీట్ రేసింగ్ను ప్రోత్సహించేందుకు సిద్ధమయ్యాము. ఐబిడబ్ల్యూ హిల్ క్లైంబ్ ను రీస్ మోటో అందిస్తే... ఫ్లాట్ ట్రాక్ రేస్ ను హార్లే-డేవిడ్సన్ సంయుక్తంగా అందించారు. ఎఫ్‌ఎంఎస్సిఐ రేసింగ్ లైసెన్స్ తో సహా ఫ్లాట్ ట్రాక్కు రూ.1,250 మరియు హిల్ క్లైంబ్ కోసం రూ.1,000 గా నిర్ణయిచారు. పోటీదారులందరూ రేసు కోసం ఈ మొత్తాన్ని కట్టి తమ పేర్లని నమోదు చేసుకోవాలి. అన్ని రేసుల నుండి మొత్తం ప్రైజ్ మనీని రూ.12 లక్షలుగా నిర్ణయించారు. ఫ్లాట్ ట్రాక్ కోసం రిజిస్ట్రేషన్ ప్రస్తుతం లైవ్లో ఉందియ మొత్తం 81 రిజిస్ట్రేషన్లు పూర్తయిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ క్లోజ్ అవుతుంది.

'స్వగృహ' వేలం 'వర్రీ'

17 ఏండ్లుగా పలుమార్లు టెండర్లకు పిలుపు

- ధర భారీగా ఉండటంతో ముందుకు రాని కాంట్రాక్టర్లు
- ఈసారైనా ప్రభుత్వ ప్రయత్నం ఫలించేనా..?
- జిల్లాలో వృధాగా రూ.250 కోట్ల భవనాలు, స్థలాలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు 2007లో అప్పటి ప్రభుత్వం రాజీవ్ స్వగృహ పథకాన్ని ప్రవేశపెట్టింది. రూ.కోట్ల విలువచేసే అపార్ట్‌మెంట్‌లను నిర్మించింది. కానీ అవి అప్పటినుంచి వృధాగానే ఉంటున్నాయి. దాంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.వేల కోట్ల విలువ చేసే రాజీవ్ స్వగృహ ఇండ్లు, భూములు వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచినా దాఖలుకు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. రూ.250 కోట్లకు పైగా విలువైన భవనాలు, భూములు వృథాగా ఉండటంతో ప్రభుత్వం వీటిని విక్రయించి సొమ్ము చేసుకోవాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా వృధాప్రయాసే అవుతోంది.



ఈ సారైనా ముందుకు వచ్చేనా..?

స్వగృహ సముదాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వేలం వేసేందుకు నిర్ణయించినా ధర నిర్ణయంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. గతం కన్నా ప్రస్తుత మార్కెట్ ధరలు పెరిగిన దృష్ట్యా చదరపు అడుగు ధర రూ.3వేల పైనే ఉండే అవకాశాలు ఉన్నాయి. సుమారు 7,60,104 చదరపు అడుగుల్లో ఇండ్ల సముదాయం విస్తరించి ఉంది. ప్రభుత్వానికి రూ.250 కోట్లకుపైగా ఆదాయం సమకూరనుంది. రెండో దశ నిర్మాణం కోసం కేటాయించిన సుమారు ఏడెకరాల ఖాళీ స్థలాన్ని వేలం వేస్తే అదనంగా రూ. 20-30 కోట్ల ఆదాయం లభిస్తుంది. కానీ టెండర్ల దాఖలు పైనే అనుమానాలు ఉన్నాయి. రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పలుమార్లు యత్నించినా విఫలమైంది. 2022 మార్చి 24 నాటికి దీన్ని వేలం వేసేందుకు జలజ టౌన్‌షిప్ పేరు మార్చి జీహెచ్‌ఎంసీకి అప్పగించింది. చదరపు గజానికి రూ.1500 నుంచి రూ.2వేలు ధర నిర్ణయించి వేలం నిర్వహించగా ఎవరూ ముందుకు రాలేదు. ఇండ్ల వారీగా కాకుండా బ్లాకుల వారీగా విక్రయించేందుకు చేసిన ప్రయత్నాలూ విఫలమయ్యాయి. ఆ తర్వాత 2023లో మరోసారి విక్రయించేందుకు వేలం నిర్వహించాలనుకుంది. కానీ ఆ నిర్ణయాన్నీ ఉపసంహరించుకుంది.

ధర సగానికి సగం తగ్గిస్తేనే ఆసక్తి..

ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ పరిధిలో 576 రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయంలో భాగంగా 9.23 ఎకరాల సువిశాల ప్రాంగణంలో తొమ్మిది ఫ్లోర్లు, ఎనిమిది బ్లాకులుగా నిర్మాణ పనులు చేపట్టింది. ఎనిమిది బ్లాకుల్లో 288 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, మరో 288 మూడు పడక గదుల ఇండ్ల నిర్మాణం చేపట్టింది. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం 2009లో పనులు ఆగిపోయాయి. ప్రభుత్వం దాదాపు రూ.60 కోట్లు వెచ్చించినా ఫలితం లేకుండా పోయింది. సేకరించిన డిపాజిట్లను తిరిగి చెల్లించాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా రాజీవ్ స్వగృహ ఇండ్ల సముదాయాలను సద్వినియోగం చేసుకోలేకపోగా.. రూ.వేలకోట్ల విలువైన ఆస్తులు వృధాగా ఉండటం ప్రభుత్వానికి భారంగా మారింది. రోజురోజుకు నిర్మాణాలు పాతబడటం, వాటి నిర్వహణ కూడా లేకపోవడంతో దెబ్బతింటున్నాయి. కాబట్టి వాటిని ఏదో ఒక రకంగా విక్రయించాలనే ప్రభుత్వ ప్రయత్నం మంచిదే కానీ ధర అధికంగా ఉందనే భావన కాంట్రాక్టర్లలో ఉండటంతో పలుమార్లు వేలానికి పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భవనాల్లో చదరపు గజం రూ. 3000 కాకుండా రూ.1500 లోపు ఉంటే వేలం ప్రక్రియ కొంతమందికి ఉపయోగపడే అవకాశం ఉందని స్థానిక రియల్టర్ల అభిప్రాయం.

ఏపీలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఆందోళన



విజయవాడ : టిడిపి కూటమి ప్రభుత్వం విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపనుందని, పెంచుతున్న కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. విజయవాడ బీసెంట్ రోడ్డులోని మహంతి మార్కెట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా జరిగింది. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నినదించారు. ధర్నానుద్దేశించి కాశీనాథ్ మాట్లాడుతూ కరెంటు ఛార్జీలు పెంచబోమని టిడిపి కూటమి నాయకులు ఎన్నికల ముందు చెప్పారని, అధికారంలోకి వచ్చాక దశల వారీగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.9,412 కోట్ల మేర భారాలు మోపుతున్నారని, ఇచ్చిన హామీని విస్మరించడం తగదన్నారు.

అదానీ లాభాల కోసం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం పరితపిస్తున్నాయని, ప్రజల ప్రయోజనాలను ఆలోచించే పరిస్థితుల్లో లేవని ధ్వజమెత్తారు. గతంలో కరెంటు ఛార్జీలు పెంచడం వల్లనే టిడిపి అధికారం కోల్పోయిందని, మరలా అదే దుస్థితి టిడిపి కూటమి ప్రభుత్వానికి ఏర్పడుతుందని హెచ్చరించారు. అవినీతిలో కూరుకుపోయిన అదానీని కాపాడడం కోసం మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వెంపర్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, ఉరితాళ్లుగా తయారైన స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, ఎస్.కె పీరు సాహెబ్, పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పౌరసంబంధాలు ప్రగతికి మార్గదర్శకాలు

మహీంద్రా యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ శశి నంజుండియా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అన్నిరంగాల్లోనూ పౌరసంబంధాలు (పీఆర్) ప్రగతికి మార్గదర్శకాలుగా నిలుస్తాయని మహీంద్రా యూనివర్సిటీ డీన్ (స్కూల్ ఆఫ్ మీడియా) ప్రొఫెసర్ శశి నంజుండియా అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహా సాంకేతికత ఎంత పెరిగినా పౌరసంబంధాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గబోదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల సహకారంతో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక బూట్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్గోరిథం యుగంలో పీఆర్ పాత్ర పెరిగిందని వివరించారు. పీఆర్‌కు కొత్త పేర్లను జోడిస్తున్నారే తప్ప, దాని మూలాలు మాత్రం ఎప్పటిలాగే ఉన్నాయని తెలిపారు. సమాచారాన్ని మనస్సును కదిలించే విధంగా ప్రెజెంటేషన్ చేయడం గొప్ప కళ అని చెప్పారు. సాంకేతికత పెరిగే కొద్దీ పీఆర్‌లో సవాళ్లు కూడా పెరుగుతున్నాయనీ, వాటిని అధిగమించడానికి నిరంతర అధ్యయనం, ఆసక్తి, ఆధునికత ఉండాలని సూచించారు. వోక్సెన్ యూనివర్సిటీ డీన్ (స్కూల్ ఆఫ్ లా) ప్రొఫెసర్ జోష్ డాలింపుల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సొంత ప్రయోజనాల కోసం నెట్‌వర్కింగ్‌పై దృష్టి పెట్టాలనీ, ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ బాగుంటేనే భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలిక అవుతుందని చెప్పారు. ఎన్‌ఎండీసీ కార్పొరేట్ కమ్యూనికేషన్ హెడ్ జై ప్రకాష్, ఆలిండియా రేడియో ప్రోగ్రాం హెడ్ ఎస్ రమేష్, ప్రొఫెసర్ కింగ్‌స్టన్ జే, అనిందితా ముఖర్జీ సిన్హా, ముక్తాకుమార్, మృణాళ్, పీఆర్‌ఎస్‌ఐ జాతీయ న్యాయ సలహాదారు వై బాబ్జి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ ఎమ్ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయా రంగాల్లోని ప్రముఖులు చర్చలు నిర్వహించారు.

విద్యా సంస్థలు నడపడం చేతకాకపోతే మాకు అప్పగించు

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

- బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట
- శేరిగూడ సాంఘిక, కేజీబీవీ సందర్శన
- అనుమతి లేకుండా హాస్టల్‌లోకి ప్రవేశించారంటూ ఆర్‌ఎస్‌పై శేరిగూడ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విద్యా సంస్థలు నడపడం చేతకాకపోతే తమకు ఆ శాఖలు అప్పగిం చాలని ముఖ్యమంత్రికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. బీఆర్‌ఎస్ గురుకుల బాటలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ సాంఘిక సంక్షేమ గురుకులం, వినోబానగర్‌లోని కస్తూర్బా గాంధీ వసతి గృహాలను బీఆర్‌ఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పలు సమస్యలను బీఆర్‌ఎస్ బృందం దృష్టికి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలను సందర్శిస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ గురుకులం, కస్తూర్బా గాంధీ హాస్టల్లో సందర్శించామని తెలిపారు. దీన్ని కూడా అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. గురుకులాలను సందర్శిస్తే అరెస్టులు చేయడం దారుణమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే గురుకులాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఇప్పుడు అనేక సమస్యలతో గురుకులాలు కొట్టుమిట్టడుతున్నాయని, ముఖ్యంగా విద్యార్థులకు ఆడుకోవడానికి మైదానం, కనీస అవసరాలైన దుస్తులు, షూ, బెడ్ షీట్స్ ఇప్పటివి అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, కమిటీ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయగౌడ్, వాసుదేవరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ మాజీ చైర్మెన్ భరత్‌కుమార్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజకుమార్, మాజీ ఎంపీపీ కృపేష్, నాయకులు జర్కోని రాజు, ప్రవీణ్‌కుమార్, టిల్లు, కరుణాకర్, తదితరులున్నారు.

ఆర్‌ఎస్‌పై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయివేట్ వ్యక్తులు హాస్టల్లోకి ప్రవేశించారంటూ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి.. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేశారు. శేరిగూడలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ప్రశాంతంగా చదువుతున్న విద్యార్థులకు, డ్యూటీలో ఉన్న టీచర్లకు అంతరాయం కలిగిస్తూ బీఆర్‌ఎస్ బృందం హాస్టల్‌లోకి ప్రవేశించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు కాంపౌండ్ గోడ లేకపోవడంతో, ప్రజలు సులభంగా క్యాంపస్‌లోకి ప్రవేశించారని, విద్యార్థుల నుంచి వ చ్చిన ప్రతి స్పందనలను హైలైట్ చేస్తూ ప్రస్తుత పరిపాలనకు వ్యతిరేకంగా మాట్లాడమని విద్యార్థులను ప్రేరేపించడానికి ప్రయత్నించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

భోపాల్ విషాదంపై ముందే హెచ్చరించిన న్యాయవాది !




భోపాల్ : నలభై ఏళ్ల క్రితం మధ్యప్రదేశ్‌లో జరిగిన దుర్ఘటన గురించి ఒక న్యాయవాది ముందే హెచ్చరించారు. భోపాల్‌ని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి వెలువడిన విషవాయువులు పెను విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనకు సంబంధించిన పలు కీలక విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఫ్యాక్టరీ నుంచి విషవాయువులు వెలువడుతున్నాయని, దాన్ని మూసివేయాలని ఘటనకు ముందే నోటీసులు పంపినట్లు షానవాజ్ ఖాన్ (75) అనే న్యాయవాది తెలిపారు. అయితే, ఈ హెచ్చరికలను ఫ్యాక్టరీ యాజమాన్యం కొట్టిపారేసిందని వెల్లడించారు.

1983 మార్చి 4న యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్‌కు షానవాజ్ లీగల్ నోటీసులు పంపారట. 'ప్లాంట్ జనావాసాల మధ్య ఉంది. దీని నుంచి వెలువడుతున్న విషపూరిత వాయువులు, రసాయనాల నిల్వలతో సమీప కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే 50 వేల మంది ప్రాణాలకు హాని కలుగుతుంది. 15 రోజుల్లోపు మీ ఫ్యాక్టరీలో విషవాయువులు, ప్రమాదకర రసాయనాల వినియోగాన్ని నిలిపివేయాలి. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుంది' అని తాను నోటీసులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. 1981లో ఆ ఫ్యాక్టరీలో పనిచేసే ఓ కార్మికుడు విషవాయువు లీకవడంతో మృతి చెందారని ఖాన్ తెలిపారు. ఆ తర్వాత అక్కడ పలు మార్లు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానిక ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని వెల్లడించారు. ఈ క్రమంలోనే తాను యూసీఐఎల్‌కి లీగల్ నోటీసులు పంపించానన్నారు. అయితే, వాటిని యూసీఐఎల్ కొట్టిపారేసిందని ఖాన్ తెలిపారు. భోపాల్‌లో 1984 డిసెంబర్ 2న అర్ధరాత్రి విష వాయువులు లీక్‌అయిన దుర్ఘటనలో 3,787 మంది ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 5లక్షల మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దాని బాధితులు ఇంకా న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు.

సెకి ఒప్పందంపై సంకోచమెందుకు ?

రద్దుకు మార్గాలున్నాయి

- అదాని ప్రాజెక్టులపై దర్యాప్తు చేపట్టండి : సీఎంకు ఇఎఎస్ శర్మ లేఖ



అమరావతి : అదాని - సెకి - రాష్ట్రప్రభుత్వం మధ్య జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవచ్చునని కేంద్ర మాజీ కార్యదర్శి ఇఎఎస్ శర్మ రాష్ట్రప్రభుత్వానికి సూచించారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేయడంలో రాష్ట్రప్రభుత్వం సంకోచించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇటీవల ఆయన లేఖ రాశారు. 2014 నుంచి ప్రభుత్వాలు అదాని కంపెనీలకు ఎన్నో విధాలుగా భూములను, ఇతర వనరులను ఉదారంగా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయడం అవసరమని పేర్కొన్నారు. అదాని కుంభకోణానికి సంబంధించిన సెకి ఒప్పందాన్ని రద్దుచేయడం వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రావని భయపడుతున్నట్లు తెలుస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంలో సంకోచించాల్సిన అవసరం లేదని, ముడుపులు చెల్లించి, ప్రజలకు నష్టం కలిగించే పెట్టుబడిదారులను రాష్ట్రం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చట్టాలను గౌరవించి, ప్రజా ప్రయోజనాలు నెరవేర్చే పెట్టుబడులనే రాష్ట్రం ప్రోత్సహించాలని కోరారు. అదాని సెకి ఒప్పందంలో కొన్ని క్లాజ్‌ల కింద, ప్లాంట్ యాజమాన్యాలు ముడుపులు చెల్లించిన విషయాల ఆధారంగా, ఫోర్స్ మేజరె కింద ప్రభుత్వ ఒప్పందాన్ని రద్దు చేసే అవకాశం ఉందని వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం సిబిఐ, ఇడి, సిబిడిటిలతో కేంద్రం దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ నుంచి వివరాలు సేకరించి సమగ్రంగా దర్యాప్తు చేయించాలని కోరారు. అదాని ప్రమేయం ఉండటం వల్ల కేంద్రప్రభుత్వం అంగీకరించకపోతే రాష్ట్రం దర్యాప్తు చేయవచ్చని తెలిపారు. సెకి ఒప్పందంపై హైకోర్టులో గతంలో టిడిపి సీనియర్ నేత, ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్, సిపిఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ కేసులు వేశారని, వీటిపై ఇంకా తీర్పులు రాలేదని పేర్కొన్నారు. ఈ కేసులలో గత రాష్ట్రప్రభుత్వం దాఖలు చేసిన తప్పుడు అఫిడవిట్లను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఒప్పందం రద్దు విషయంలో అభ్యంతరం లేదని అమెరికా కోర్టు వివరాలతో హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించారు. అదాని - సెకి ఒప్పందం కారణంగా విద్యుత్ వినియోగదారులపై మోపిన 2021-22 ఎఫ్‌పిపిసిఎ చార్జీలను వెనక్కి తీసుకొని నష్టపరిహారం ఇచ్చేలా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.3850 కోట్ల మేరకు గండి పడుతుందని, కాబట్టి అందుకు బాధ్యులైన నేతలు, అధికారుల నుంచి ప్రభుత్వం ఆ డబ్బులను వసూలు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో నేతలు అదాని వంటి కంపెనీలకు అక్రమంగా ఇతర ప్రాజెక్టులను కూడా కట్టబెట్టారని తెలిపారు. కడప, సత్యసాయి, అనకాపల్లి, పార్వతీపురం జిల్లాల్లో 6,200 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ఎటువంటి కాంపిటేటివ్ బిడ్డింగ్ లేకుండా అక్రమంగా అప్పజెప్పారని పేర్కొన్నారు. మన్యంలో ఇచ్చిన ప్రాజెక్టులు పీసా చట్టానికి, అటవీ హక్కుల చట్టానికి విరుద్ధంగా ఇచ్చారని వివరించారు. ప్రజలకు, ఆదివాసీలకు నష్టం కలిగే ఈ ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టు కేంద్రప్రభుత్వంలోని నేతల ఒత్తిడితో అదాని కంపెనీ అధీనమైందని తెలిపారు. పోర్టులో ఉన్న రాష్ట్రవాటా 10.4 శాతాన్ని తక్కువ ధరకు అదానికి కట్టబెట్టిన నేతలు, అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల విద్యుత్ వినియోగదారులకు నష్టమని ఒక స్వచ్ఛంద సంస్థ రాష్ట్రప్రభుత్వానికి నివేదిక ఇచ్చినా అదానికి ఈ కాంట్రాక్టను అప్పగించారని తెలిపారు. ఈ అంశంపై కూడా దర్యాప్తు చేపట్టి స్మార్ట్ మీటర్ల ఆర్డర్లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలోని డేటా సెంటర్ ముసుగులో మధురవాడలో ధారాదత్తం చేసిన వేల కోట్ల విలువ చేసే 270 ఎకరాల భూమిని వెనక్కి తీసుకోవాలని కోరారు. అదాని కుంభకోణంలో అప్పటి రాజకీయ నేతలకు ఎంత బాధ్యత ఉందో, అంతే బాధ్యత కేంద్రంలో తమ భాగస్వాములైన ఎన్‌డిఎ ప్రభుత్వానికి కూడా ఉందని గుర్తించాలని సిఎంకు తెలిపారు.

అదాని కుంభకోణం సందర్భంగా దేశవ్యాప్తంగా ఒక చట్టబద్ధమైన జ్యుడీషియల్ కమిషన్ ద్వారా అన్ని సోలార్ ప్లాంట్ల విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరపాలని కోరారు. 15 ఏళ్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వాలు, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కేంద్రీకృతమైన సోలార్ ప్లాంట్‌లు స్థాపించడానికి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఈ ప్లాంట్ల వల్ల వినియోగదారులు నష్టపోతున్నారని వెల్లడించారు.